
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 11, జూన్ 2024 16 పేజీలు




## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

16లో...

# చూపంతా సన్నాల సాగుపైనే



- బోనస్ ప్రకటనతో డిమాండ్
- విత్తనాల ధరలు ఖరారు చేసిన విత్తనాభివృద్ధి సంస్థ
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 94 విత్తనాల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- యంత్ర లక్ష్మి పథకం అమలు చేయాలి
- వానాకాలం వ్యవసాయ పనులపై రైతుల ఫోకస్

ప్రభాతవార్త, సూర్యాపేట: ఈ ఏడాది వర్షాలు బాగానే కురుస్తాయని రైతులు ఆశాజనకంగా ఉన్నారు. ఇప్పటికే వర్షాలు కురుస్తుండడంతో భూమిలో కొంతమేరకు తేమ శాతం పెరిగింది. రైతులు దుక్కులు దున్నటం ప్రారంభించారు. మహా రాష్ట్రలో భారీ వర్షాలతో జూరాల ప్రాజెక్టుకు నీరు చేరింది. అక్కడి నుంచి వరద శ్రీశైలం ప్రాజెక్టుకు రానుంది మహారాష్ట్రలో వర్షాలు అదేపనిగా కురిస్తే సాగర్ ప్రజెక్టులకు భారీగా వరద నీరు చేరితే అదునులోనే రైతులు వానాకాలం వరి నాట్లు వేస్తారు. ప్రభుత్వం జీలుగు విత్తనాలను అందుబాటులో ఉండడంతో కొనుగోలు చేసుకున్న రైతులు వ్యవసాయ భూముల్లో సాగు చేశారు.

మృగశిర కార్తె ప్రవేశించడం వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. క్రోధి నామ సంవత్సర పంచాంగం ప్రకారం ఈ ఏడాది వర్షాలు బాగా కురుస్తాయని పంచాంగంలో పేర్కొన్నారు. దీంతో రైతులు వానాకాలం, యాసంగి సీజన్లపై కొండంత ఆశలు పెట్టుకున్నారు.

2లో..



## ప్రారంభమైన టీచర్ల పదోన్నతులు, బదిలీలు

నల్గొండ అర్బన్ ప్రభాతవార్త: ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. సెప్టెంబరులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ల, ప్రమోషన్లు, బదిలీల కార్యచరణ చేపట్టగా స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుంచి పిజిహెచ్ఎం ప్రమోషన్‌లు,పిజి హెచ్ఎం కేడర్ నుంచి పిజిహెచ్ఎం ట్రాన్స్ ఫర్‌లు, స్కూల్ అసిస్టెంట్ నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు ట్రాన్స ఫర్‌ల ప్రక్రియ పూర్తయింది. తర్వాత దశలో చేపట్టాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు, సెకండరీ గ్రేడ్ టీచర్ స్థాయి నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్ బదిలీలు హైకోర్టు ఆదేశాలతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

16లో...



## డిసిసిబి చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

నలగొండఅర్బన్, జూన్ 10,ప్రభాతవార్త : నల్గొండ జిల్లాలో బిఆర్ఎస్‌పార్టీకి మరో ఎదురుదెబ్బ తగలనుంది. అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకే ఒక్క బిఆర్ఎస్ ఎమ్మెల్యే సూర్యాపేట నుండి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఉండగా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ పోటీచేసిన రెండు పార్లమెంటు స్థానాలలో కారు పార్టీ మూడో స్థానానికి పరిమితమైంది. నేడు నలగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి సభ్యులు రంగం సిద్ధం చేశారు.

9లో...

- డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు
- 14 మంది డైరెక్టర్లు క్యాంపులో..
- 20న అవిశ్వామా..?
- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే నిర్ణయం

# సన్నాల సాగుపైనే చూపంత

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో ప్రభుత్వం కూడా సన్నధాన్యానికి క్వింటాల్కి రూ.500 ఇస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే నేటికి ప్రభుత్వము బోనస్‌కు సంబంధించి మార్గదర్శకాలు జారీ చేయలేదు. ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఒకటి రెండు రోజుల్లో బోనస్‌కు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో ఈ వానాకాలం సీజన్‌లో రైతులు సన్నాల సాగుపై దృష్టి సారించారు. ప్రభుత్వము బోనస్ ప్రకటించడంతో పాటు మరోవైపు అధికారులు కూడా సన్నాలు సాగు చేయమని సూచనలిస్తున్నారు. రైస్ మిల్లర్స్, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందున రైతులు కూడా సన్నాల సాగుపై దృష్టి సారించారు. బయట సన్న బియ్యం కిలో రూ.60 నుండి రూ.70 పలుకుతుంది. ఈ క్రమంలో సన్నాలు సాగు చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం కూడా సన్నాల సాగుకు ప్రోత్సహిస్తుంది. చౌక ధరల దుకాణాలు, సంక్షేమ హాస్టల్లో సన్న బియ్యాన్ని సరఫరా చేసేందుకు నిర్ణయించడంతో ఈ వానాకాలంలో రైతులు అధిక శాతము సన్నాలను సాగు చేయనున్నారు. వరి పండించే జిల్లాలో నల్లగొండ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో తర్వాత స్థానంలో నిలిచాయి. వరి సాగుతో లక్షలాది మందికి ఉపాధి కూడా దొరుకుతుంది. నల్లగొండ జిల్లాలో ఉత్పత్తి చేసిన సన్న రకం ధాన్యాన్ని కేరళ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర తదితర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తారు. నల్లగొండ జిల్లాలో 190 మిల్లులు, సూర్యాపేట జిల్లాలో 119 మిల్లులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 46 మిల్లులు ఉన్నాయి. వరి సాగుతో కూలీలకు, వ్యాపారస్తులకు ఉపాధి దొరుకుతుంది. భారతదేశము వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో ఎక్కువ శాతం వరి సాగు చేస్తూ పంట పండిస్తారు. ఈ క్రమంలో లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయి. రైస్ మిల్లులో ఎంతోమంది పనిచేస్తుంటారు. డ్రైవర్లు ఉంటారు. ధాన్యం పండించడంతో వీరందరికీ ఉపాధి దొరుకుతుంది. వరి ఓ వరంగా చెప్పుకోవచ్చు. వరి సాగుకు ఏ విత్తనాలు వాడాలో అధికారులు సూచిస్తున్నారు. బీపిటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, హెచ్ఎంటీ, చింట్లు సాగు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నారు. చౌడు భూముల్లో స్వర్ణ ఎన్‌శ్రీల్‌ఆర్ 3444 రకాలు బాగుంటాయి. చౌడు పొలాల్లో స్వర్ణ రకం వరి సాగు చేస్తే దిగుబడి బాగా వస్తుంది. జీలుగు విత్తనాలు మొదటి వర్షానికి మొలకెత్తకున్న నష్టం ఉండదు. మళ్లీ వర్షం పడితే మొలకెత్తుతుంది. ప్రధానంగా పూత దశ 30 నుండి 40 రోజుల వయసులో దున్నితే దిగుబడి మంచిగా ఉండి ప్రతిఫలం వస్తుంది. సన్నాల సాగుపై అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. మద్దతు ధర కూడా వస్తుందని సూచిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కువ శాతం మంది రైతులు వరి సాగుపైనే ఆధారపడ్డారు. నల్లగొండ జిల్లాలో 5,10,200 ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు 71,020 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచారు. సూర్యాపేట జిల్లాలో 4,66,300 ఎకరాల్లో వరి సాగు లక్ష్యంగా నిర్ణయించి 54,630 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,91,776 ఎకరాలు సాగు లక్ష్యంగా నిర్ణయించి 41,013 క్వింటాళ్ల విత్తనాలను అందుబాటులో ఉంచారు. విత్తనాలకు ధరలను కూడా విత్తనాభివృద్ధి సంస్థ నిర్ణయించింది. మేలు రకం నాణ్యమైన విత్తనాలను అందజేసేందుకు ధరలు నిర్ణయించారు. ఎంటియు-1010 రకం విత్తనం 25 కేజీల బ్యాగు రూ.987.50కు అందజేయనున్నారు. బీపిటి-5204 రకం విత్తనాలు 25 కేజీల బ్యాగు రూ.1,030గా నిర్ణయించారు. కేఎన్ఎం-118 వరి విత్తనాలు 25 కేజీల బ్యాగు రూ.987గా నిర్ణయించారు. జేజేఎల్-24423 రకం విత్తనాలు 25 కేజీల బ్యాగు రూ.987గా ఖరారు చేశారు. అదేవిధంగా మినుములు, కంది, జీలుగులు, జనుము, పిల్లి పెసర విత్తనాల ధరలను కూడా ఖరారు చేశారు. జీలుగు 30 కేజీల బ్యాగు రూ.1,116గా నిర్ణయించారు. రైతులు విత్తనాలను కొనుగోలు చేసుకునేందుకు గాను విత్తనాల కొనుగోలు కేంద్రాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అధికారులు ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 32 కేంద్రాలు, నల్లగొండ జిల్లాలో 44 కేంద్రాలు ఏర్పాటు చేసి విత్తనాలను రైతులకు అందజేస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసుకునే ముందు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇది ఇలా ఉండగా వ్యవసాయానికి ఉపయోగించే యంత్ర పరికరాలను సబ్సిడీపై ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. 2018 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వము రోటోవేటర్పై 50శాతం సబ్సిడీ, 33 శాతం రాయితీపై పిచికారి పరికరాలు రైతులకు అందజేశారు. కూరగాయల విత్తనాలతో పాటు ట్రాక్టర్లు, స్ప్రే పంపులు, కలుపు తీసే యంత్రాలు, వరి కోత మిషన్లు, టార్పాలిన్ కవర్లు సబ్సిడీపై అందించారు. యంత్ర లక్ష్మీ పథకం పేరుతో యంత్రాలపై 50 శాతం రాయితీ కల్పించారు. 2018 తర్వాత యంత్ర లక్ష్మి పథకం మూలన పండింది. దీంతో రైతులు యంత్రాలను పూర్తిస్థాయి ధరలు చెల్లించి కొనుగోలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఆధునిక వ్యవసాయంతో యంత్రాలను ఉపయోగిస్తేనే తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేసుకునే అవకాశం ఉంటుంది. కూలీల కొరత కారణంగా యంత్రాల వినియోగము అధికమైంది. ఈ క్రమంలో సబ్సిడీలు ఎత్తివేయకపోవడం రైతులకు తీరని నష్టాన్ని కలిగించింది. ప్రస్తుతము రైతులు యంత్రాలను అద్దెకు తీసుకొచ్చి వ్యవసాయ పనులను పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వము రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేస్తే పెట్టుబడి ఖర్చులు తగ్గి రైతులకు లాభం కలుగుతుంది. ఇతర రాష్ట్రాల నుంచి కూలీలు వచ్చి తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ పనులు చేస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వము సబ్సిడీపై యంత్ర పరికరాలను అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభమవుతున్నాయి. సన్నాల సాగుపై దృష్టి సారించారు. విత్తనాల ధరలను కూడా ఖరారు చేశారు. వర్షాలు కూడా కురుస్తున్నాయి. విత్తనాల కొనుగోలు ప్రారంభమయ్యాయి. రైతులంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఈ వానాకాలం ఆశించిన దిగుబడి సాధిస్తామని ఆశతో ఉన్నారు. వానాకాలం రైతుబంధుపై కం ఖాతాల్లో జమ చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం



తుర్కపల్లి ప్రభాతవార్త:
కల్తీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భువనగిరి ఏడిఏ దేవ్ సింగ్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలంలోని మాదాపూర్, తుర్కపల్లి, ఇబ్రహీంపూర్, దత్తాయిపల్లి గ్రామాల్లో విత్తన స్క్వాడ్ టీం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుర్కపల్లి, వలిగొండ, పోచంపల్లి మండల వ్యవసాయ అధికారుల ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. విత్తన కొనుగోలు ఎంఎస్‌పి ధర మించకూడదని, కొనుగోలు చేసిన రైతులకు బిల్లు తప్పనిసరిగా అందజేయాలని, విత్తన డీలర్లను ఆదేశించారు. విత్తన విక్రయ వివరాలు కలిగిన రిజిస్టర్ అప్డేట్‌లో ఉంచాలని సూచించారు. సీడ్ ఆక్ట్ ప్రకారమే అమ్మకాలు జరగాలని, కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి ఏవో దుర్గేశ్వరి, పోచంపల్లి ఏవో ఖాన్, వలిగొండ ఏవో అంజని పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సన్మానించిన తుర్కపల్లి మండల నాయకులు



తుర్కపల్లి ప్రభాతవార్త:
వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నను సోమవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన జిల్లా నాయకుడు ఎరుకల వెంకటేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హైదరాబాద్‌లోని క్యూ న్యూస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా కో ఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరుప్పల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గుంటి మల్లేశ్ యాదవ్, సీనియర్ నాయకుడు ధానబోయిన మల్లేషం, పాల ఉత్పత్తి దారుల ంఘం చైర్మన్ జిట్ట కిషన్ యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దానబోయిన నవీన్, బూత్ అధ్యక్షుడు గాజె మల్లేశం, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు కోడారి పరమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భక్తి శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

-ప్రసాద దాత వేముల సురేష్ రమ దంపతులు

రాజాపేట ప్రభాతవార్త:
గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహికంగా అత్యంత భక్తీ శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో నంగునూరు రాజు, బుడమ సత్యనారాయణ, నాల్ల శేఖర్ పద్మ, ఆడెపు శేఖర్, వినయ్, సాయికిరణ్, శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయ(మఠం) వంశపారంపర్య పూజారి మహంత్ రామేశ్వర్ దాస్ వైష్ణవ్, కటకం లక్ష్మణ్, కటకం ప్రణవి, చిన్నం చంద్రశేఖర్, సోమసాని చంద్రం, నంగునూరు జగదాంబ, బిర్రు భ్యాగలక్ష్మి, చామకూర అరుణ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన వేముల సురేషన రమ దంపతులు 30వ వివాహ దినోత్సవ సందర్భంగా ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



## 21వ సారి అన్నదాత పాల చైర్మన్‌గా ఎన్నికైన ఆర్కాల గాల్ రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండం చల్లూరు గ్రామంలోని మదర్ డైరీ పరిధిలోని అన్నదాత పాలసొసైటీ చైర్మన్‌గా ఆదివారం 21వ సారి ఆర్కాల గాల్ రెడ్డి ఎన్నికయ్యారు. నూతన డైరెక్టర్లుగా దర్మ యాదగిరిరెడ్డి, దొడ్డి కృష్ణలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు వారిని అభినందించి సత్కరించారు.



## ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచిన చిన్నారి సాంస్కృతిక భరత నాట్యం



రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంలో నేస్తం ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం ముగింపు సందర్భంగా చిన్నారి కాసోజు సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నేస్తం సభ్యులతో ఒకరైన కాసోజు శ్రవణ్ రాధ దంపతులు కూతురు అయిన సంస్కృతి చేసిన భరతనాట్యం ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యతో పాటు పాల్గొన్న భక్తజనులందరికీ మన్ననలు పొందింది. భువనగిరికి చెందిన రమేష్ వద్ద భరతనాట్యం నేర్చుకుందని తల్లిదండ్రులు చెప్పారు. కొటో తరగతి జీనియస్ పాఠశాలలో చదువుతున్న ఈ చిన్నారి ప్రదర్శన అందరిని ఆశ్చర్యానికి గురిచేసి శభాష్ అనిపించుకుంది. అర్చకులు సైతం ఆ కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ఆశీర్వచనం చేశారు.

# విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలి

ః ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

***హాలియా, ప్రభాతవార్త, జూన్ 10ః***

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్లోక స్కూల్ విద్య సంస్థను అయన ప్రారంభించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఈ ప్రాంతం లో మంచి టెక్నాలజీతో విద్యను అందించడానికి ముందుకు వచ్చిన శ్రీ శ్లోక యజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్‌లో పేద విద్యార్థులను కూడా అదుకోవాలని, విద్యార్థులను విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించేలా చూడాలన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి పూర్ణకుంభంతో పాఠశాల యజమాన్యం ఘణంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి పాఠశాల యజమాన్యం జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్‌చైర్‌పర్సన్ యడవల్లి అనుపవ నరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్, పాఠశాల చైర్మన్ కుక్కడల అంజనేయులు, డైరెక్టర్ గజ్జరి నవీన్, కుక్కడల సంతోష్, చెరుకు నవీన్‌కుమార్, కుక్కడాల నరేష్, ప్రిన్సిపాల్ సిద్దికి, నాయకులు నిమ్మల లక్ష్మారెడ్డి, వెంపటి శ్రీనివాస్, పిల్లి అంజనేయులు, ప్రసాద్‌నాయక్, జూపల్లి శ్రీనివాస్, చలమల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించండి

***బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త***



బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం చేయాలని జిల్లా కమ్యూనిటి మోబిలైజేషన్ అధికారి పెసరు లింగారెడ్డి అన్నారు. సోమవారం బీబీనగర్ మండల కేంద్రంలో జరిగిన బడిబాట కార్యర్కమంలో ఆయన పాల్గొన్నారు. అంగన్‌వాడి కేంద్రాలను సందర్శించి, పాఠశాల వయస్సు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అంగన్‌వాడి టీచర్లు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రత్యేక విద్య అవసరమయ్యే ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం, వారిని సమీపంలోని భవిత కేంద్రం, ఇన్‌క్లూజివ్ ఎడ్యూకేషన్ రిసోర్స్ సెంటర్‌లో చేర్పించుకోవడం, భవిత కేంద్రాలు, ఐఇఆర్‌సిలల్లో వారు పొందే ప్రయోజనాలను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు బి.వెంకటనర్సింహారెడ్డి మాట్లాడుతూ బడీడు పిల్లలందరినీ బడిలో చేరింపచాలని, ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌పికె సుజాత, ఉపాధ్యాయులు గ్రాస్ పాలినా, సిఆర్‌పి బాలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, అంగన్‌వాడి టీచర్లు తదితరులున్నారు.

# లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేయాలి

***బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త***



లైసెన్సు ఉన్న ఆధీకృత డీలర్ల వద్ద నుంచి మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.ఎనివాసులు తెలిపారు. ఇజల్లా ఇంటర్నల్ స్క్వాడ్ బృంధం ఆధ్వర్యంలో మండల కేంద్రంతో పాటు రాఘవాపురం, వెంకిర్యాల, బట్టుగూడెం గ్రామాల్లోని ఎరువుల విక్రయ దుకాణాలను తనికీ చేశారు. రికార్డుల నిర్వాహణ, స్టాక్ తదితరాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగ్గా రశీదును పొంది అది పంట చేతికి వచ్చే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. నాసిరకం, కల్తీ విత్తనాలను గుర్తించిన ఎడల వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్‌ఐ ఎండి.నుస్రుత్ అలీ, మోటకొండూరు వ్యవసాయ అధికారి ఎస్.సుజాత, ఎస్.పావని తదితరులున్నారు.

# గిరిజన యువకుడిని సన్మానించిన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



**హాలియా, ప్రభాతవార్త, జూన్ 10ః** జేఈఈ అడ్వాన్స్ త్ ఇండియా ర్యాంక్‌లో మెరిసిన తిరుమలగిరి(సాగర్) మండలం బట్టువెంకన్న బావితండాకు చెందిన జటావత్ చందునాయక్ సాలమ్మల కుమారుడు జటావత్ అభినయ్‌ను నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి సోమవారం హాలియాలో సన్మానించారు. జటావత్ అభినయ్ జేఈఈ అడ్వాన్స్ అల్ ఇండియా 131వ ర్యాంక్‌లో సత్తా చాటడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అభినయ్‌ను , తల్లి తండ్రులను పిలిపించి హాలియాలో ఘనంగా సన్మానించి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల గ్రామంలో జన్మించి ఈరోజు అల్ ఇండియా ర్యాంకుల్లో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న అభినయ్ మునుముందు మరెన్నో విజయాలు సాధించాలని అకాంక్షించారు. కార్యక్రమంలో అనుముల మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, యువకులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

***చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త***



జూన్ 15,16 వ తేదీల్లో న్యాయవాదుల శిక్షణ తరతులను జయప్రదం చేయాలని ఐలు జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి, చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్‌లు అన్నారు. ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఐలు, రాష్ట్ర కమిటీల ఆద్వర్యంలో జూన్ 15,16 తేదీల్లో రంగారెడ్డి కోర్టు ఆవరణలో జరిగే న్యాయవాద వృత్తి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. ఈ మేరకు రూపొందించిన కరపత్రాలను సోమవారం కోర్టు ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తడక మోహన్, తాడూరి పరమేష్, జెల్లా రమేష్, బి.మహిపాల్‌రెడ్డి, స్వాతి, జక్కర్తి శేఖర్, బాల్యం వెంకటాచలపతి, బడుగు శ్రీకాంత్, జంగయ్య, శ్రీశైలం, జ్యోతి, ఎండి.ఖయ్యూం పాషా, సత్యనారాయణ తదితరులున్నారు.




# పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత

***చౌటుప్పల్, జూన్ 10 ప్రభాతవార్త***

చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో చిట్యాల నుంచి హైద్రాబాద్ వైపు అనుమానాస్పదంగా వెల్తున్న డిసిఎం టిఎస్07 యుఎన్2210 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో అక్రంగా శువులను తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. నునావత్ కృష్ణ కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి పశువులను కొనుగోలు చేసి హైద్రాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు తమ విచారణలో తేలిందని సిఐ అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన 72 పశువులను జియాగూడ గోశాలకు పంపించి కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు జరుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# దొంగతనాలు, గంజాయి విక్రయాలపై కఠినంగా వ్యవహరించాలి

నియోజకవర్గ పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో

ఎమ్మెల్యే బాలు నాయక్




**దేవరకొండ, జూన్ 10, ప్రభాతవార్త:** నియోజకవర్గంలో దొంగతనాలు, గంజాయి విక్రయాలపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆదేశించారు. సోమవారం పట్టణం లో తన నివాసంలో పోలీస్ అధికారులతో దొంగతనాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల నియంత్రణ గురించి సమీక్ష సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రస్తుత దేవరకొండ పట్టణంలో దొంగతనాలు పెరిగాయని, వాటిని అరికట్టేందుకు పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని తెలిపారు. అలాగే గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. అభివృద్ధికి అవరోధంగా దొంగతనాలు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు లేకుండా చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్‌పి గిరిబాబు, సిఐ నరసింహులు, నియోజకవర్గ పరిధిలో ఉన్న వివిధ మండలాల ఎస్‌ఐలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు ఘన సన్మానము

***బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త***



నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఎన్నికైన తీన్మార్ మల్లన్నను సోమవారం బీబీనగర్ మండల కాంగ్రెస్ నాయులు టంటం భార్గవ్, మాజీ యూత్ పంజాల శ్రీనివాస్‌గౌడ్, ఉప ఎ్రలంచి శ్రీకాంత్, పంజాల సదానంద్‌గౌడ్, సోమ శివ, కాసుల సాయి, పంజాల వేణు, పొట్ట శరత్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.

# లిఫ్టుల నిర్వహణలో రైతులపై భారం తగ్గిస్తాం



-గత ప్రభుత్వం లిఫ్ట్ ఇరిగేషన్‌లను నిర్వీర్యం చేసింది

-సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లు పూర్తిస్థాయి సామర్ధ్యంతో పని చేయాలి

-నీటిపారుదల శాఖ అధికారులు పనితీరు మెరుగుపరచుకోవాలి

-జూలై మొదటి తేదీ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్లన్నీ వినియోగంలోకి తేవాలి

-లిఫ్ట్ ఇరిగేషన్‌లను రైతులు చైతన్యవంతంతో నిర్వహించుకోవాలి

-లిఫ్ట్ ఇరిగేషన్‌ల కింద చివరి ఎకరం భూమికి నీరు అందించడమే లక్ష్యం

-భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్

**కోదాడ ప్రభాతవార్త:**

సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లను స్థాయి సమార్ధ్యంతో పనిచేయడమే తన లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం పట్టణంలోని గుడిబండ రోడ్డులో గల గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పని తీరుపై జిల్లా కలెక్టర్ అధికారులతో రైతుల సమక్షంలో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువపై ముజూర్నగర్ నియోజకవర్గంలో 35 లిఫ్టులు కోదాడ నియోజకవర్గంలో 19 లిఫ్టులు ఉన్నాయన్నారు. వీటిలో పూర్తిస్థాయిలో పనిచేసే పాక్షికంగా పనిచేసే పూర్తిగా పని చేయని లిఫ్టుల వివరాలను నీటిపారుదల శాఖ అధికారులతో ఎల్ఈడీ స్క్రీన్‌పై గణాంకాలను అడిగి తెలుసుకున్నారు. సగానికి పైగా లిఫ్టులు సామర్ధ్యానికి అనుగుణంగా పనిచేయకపోవడంపై అధికారులను కారణాలు తెలియజేయాలని సమావేశంలో ఆదేశించారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. అధికారులు పనితీరు మెరుగు పరుచుకోవాలని సూచించారు. సమస్య లను తన దృష్టికి తేవాలని లిఫ్టులు పూర్తి సామర్ధ్యంతో పనిచేసేందుకు ప్రభుత్వం పక్షాన చర్యలు చేపడతాన్నారు. లిఫ్ట్ రిగేషన్ల నిర్వహణలో రైతులపై భారం తగ్గించేందుకు లిఫ్టులపై సాంకేతిక సిబ్బంది ఎలక్ట్రిషన్ ఆపరేటర్ వాచ్మెన్ ఫిట్టర్ పోస్టులను ఔట్సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తామనానరు. వీరికి ప్రభుత్వమే




వేతనాలు ఇస్తుందని చెప్పారు. అర్హతలను బట్టి అధికారులు లిఫ్ట్ కమిటీలు గతంలో పనిచేసిన వారినా లేదా కొత్త వారిని తీసుకోవాలా అన్న నిర్ణయం వారికే ఇస్తున్నామన్నారు. గతంలో సాగర్ ఎడమ కాలువ డిజైన్‌లో భాగంగా ఎడమ కాలువపై లిఫ్టులు లేవని, తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాటి కలెక్టర్ మనోహర్ ప్రసాద్‌తో కలిసి కృష్ణా నది ఒడ్డున్న ఉన్న గ్రామాలకు ఆర్టీసీ బస్సులో పర్యటించి లిఫ్ట్‌ల నిర్మాణానికి ఎంతో శ్రమించామన్నారు. మేజర్ ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి కోట్ల రూపాయల ఖర్చవుతుందని, చిన్న లిఫ్ట్‌ల కింద ఆరు లక్షల ఎకరాల భూమి సాగు అవుతుందని, వీటి పనితీరు మెరగుపరిచేందుకు రైతులు, అధికారలు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. మొత్తం 34 లక్షల 460 ఎకరాలలో సాగునీరు అందాల్సి ఉండగా 25 లక్షల లోపు భూమికే నీరు అందుతుందని, ఈ విషయంపై సమీక్షలో పరిష్కారం కనుగొనాలన్నారు. జూలై మొదటి తేదీ నాటికి లిఫ్ట్‌లన్ని పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ సమయంలో సాగయ్యే విధంగా చేయడమే ఈ సమీక్ష యొక్క ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా మూసి, పాలేరు వాగులపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌ల పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. చంద్రాల, రేపల్లె, అడ్లూరు, పొనుగోడు, వెలిదండ రాయినిగూడెం, మర్రిగూడెం, రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్‌లపై ఉన్న సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొత్త లిఫ్ట్ ఇరిగేషన్లకు నీటి వనరులను బట్టి రైతులు సహకరిస్తే తప్పకుండా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. చెరువులు అక్రమిస్తున్నట్లు వార్తలు అందుతన్నాయని, ఎవరైనా చెరువులు అక్రమిస్తే కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. తిరిగి మళ్ళీ సమీక్ష సమావేశం నిర్వహిస్తమన్నారు. జిల్లా కలెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ.. మంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే పద్మావతి, చీఫ్ ఇంజనీర్ నాగేశ్వరరావు, హుజూర్ నగర్ ఎస్ఈ నర్సింహారావు, ఈఈలు సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఆర్డీఓలు, మాజీ ఎమ్మెల్యే చందర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు, రెవెన్యూ నీటిపారుదల, ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**




మండలంలోని రామాపురం, ఎకలాస్కాన్‌పేట గ్రామాలలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు చేపట్టారు. ఎంపీపీ యాపాకుల జ్యోతిమధుబాబు మాట్లాడుతూ ... ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నందున వినియోగించుకోవాలని అన్నారు. క్వాలిఫైడ్ టీచర్స్ విద్యాభోధన చేస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలన్నారు. దుస్తులు, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఎకలాస్కాన్‌పేటలో నిర్వహించిన బడిబాటలో ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కళావతి, ప్రధానోపాధ్యాయులు గోపిరెడ్డి, ఉపాధ్యాయులు కవిత, నందిగామ రామారావు, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సోమవారం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్‌లకు ఉచిత వైద్య, ఆరోగ్య పథకం అమలు చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావిళ్ళ సీతారామయ్య కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల సంఘానికి గుర్తింపు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. నూతన పిఆర్సీ అమలు చేయాలన్నారు. పెన్షనర్‌లకు కమ్యూటేషన్ కాలాన్ని 12 సంవత్సరాలకు తగ్గించాలన్నారు. సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగిరెడ్డి సుదర్శన్‌రెడ్డి, రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, నర్సయ్య, ఖలీల్, అహ్మద్, అప్పారావు, గడ్డం నర్సయ్య, ఓరుగంటి సత్యనారాయణ, జార్జ్, సత్తయ్య, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదువులో ప్రతిభను చాటాలి

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**



మండలంలోని కాగిత రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్ధులు గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి సీట్లు సాధించడం పట్ల ప్రధానోపాధ్యాయుడు రామినేని సతీష్ సోమవారం విద్యార్ధులను అభినందించారు. చదువులో ప్రతిభను చాటాలన్నారు. సాహితి హిందూ వర్షిణి భార్గవ్, గురుకుల సెట్ ప్రవేశ పరీక్షలో అధిక మార్కులు సాధించి ఐదవ తరగతిలో సీట్లు సాధించారు. దీంతో విద్యార్ధులను ఆయన అభినందించి చదువుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. బడిబాటలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టి విద్యార్ధులు పాఠశాలల్లో చేరాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

**నడిగూడెం,జూన్10, ప్రభాతవార్త ::**

నకిలీ విత్తనాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. ఎస్పి రాహూల్‌హెగ్డే ఆదేశానుసారం సోమవారం త్రిపురవరం గ్రామంలో పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ .. వ్యవసాయానికి, రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. సోషల్ మీడియా, ఇంటర్‌నెట్ వినియోగం తదితర అంశాలపై పోలీసు కళాబృందం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. చట్టాలను గౌరవించాలన్నారు. విత్తనాలను కొనుగోలు చేసుకునే ముందు అప్రమత్తంగా ఉండాలన్నారు. దళారులను నమ్మవద్దని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీసు స్టేషన్‌కు వచ్చి నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. సైబర్ మోసాలకు గురి కావద్దని అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని అన్నారు. సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వీరాబాబు, ప్రతాప్‌రెడ్డి, కళాబృందం ఇంచార్జ్ ఎల్లయ్య, గోపి, కృష్ణ, చారి, తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ డైరెక్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**అనంతగిరి ప్రభాతవార్త :**

అనంతగిరి మండలం బొజ్జగూడెం తండ గ్రామానికి చెందిన అనంతగిరి సొసైటీ డైరెక్టర్ గుగులోతు రాము గత 20 రోజుల క్రితం లారీ ప్రమాదం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకొని సోమవారం కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ ప్రమాదం ఎలా జరిగిందని తెలుసుకొని రాముకు పరామర్శించారు. ఆయన వెంట గుగులోతు శ్రీనివాస్, దారావతు హుస్సేన్ నాయక్, గుగులోతు రామారావు, సైదులు, రామకృష్ణ, వసరాం, భూక్యా సింగు, బానోతు సక్రు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామెలపై అసత్య ఆరోపణలు తగవు

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు మందుల సామెలకు ప్రజలలో రోజురోజుకి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు పనిగట్టుకుని అసత్య ఆరోపణలకు పూనుకుంటున్నారని, ఇలాంటి ఆరోపణలను సహించేది లేదని తిరుమలగిరి మండల కాంగ్రెసన పాఠార్ట అధ్యక్షులు ఎల్సొజు నరేష్ అన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. గత పాలకులు ఇసుకను వ్యాపారంగా మార్చుకొని వందల కోట్లు సంపాదించుకున్న వారు ప్రభుత్వ ప్రాజెక్టులకు నిబంధనల ప్రకారం ఇసుకను తరలిస్తుంటే సోషల్ మీడియాలో రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే సాధారణ వ్యక్తి లాగా ప్రతిరోజు విశ్రాంతి లేకుండా ప్రజలతో మమేకమైతు నిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న అభివృద్ధి ప్రధానంగా అన్న మాదిరిగా నియోజకవర్గంలో తిరుగుతున్నాడని ఆయన అన్నారు. గత పాలకుల మాదిరిగా భూ కబ్జాలు ప్రభుత్వ పథకాలలో లంచాలు ప్రశ్నించిన వారిపై దాడులు నియోజకవర్గ ఆత్మ గౌరవం దెబ్బ తినేల వ్యాఖ్యలు ప్రస్తుత పాలనలో తావు లేదని, మందుల సామిల్ నాయకత్వంలో సుస్థిర పాలన కొనసాగుతుందన్నారు. గెలిచిన కొద్ది నెలల్లోనే సుమారు 200 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారని, ఎన్నో ఎండ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను సైతం పూర్తిచేసిన ఘనత ఎమ్మెల్యేకి దక్కిందని అన్నారు. సామెల్‌పై గ్లోబల్ ప్రచారాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

# రైతులకు తక్షణమే రైతుబంధు ఇవ్వాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రనాయక్**

**దేవరకొండ, జూన్ 10, ప్రభాతవార్త:**



వానకాలం సీజన్ రైతుబంధు నిధులను తక్షణమే రైతుల ఖాతాలలో జమ చేయాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల హామీ మేరకు ఎకరాకు రూ. 7500 చొప్పున నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ రైతుబంధు ముఖ్య ఉద్దేశమే పంట సాగుకు ముందే అవసరమైన పెట్టుబడి సాయాన్ని అందించి, రైతులకు అండగా నిలబడటమని తెలిపారు. తొలకరి జల్లులు పడి పంట సాగు పనులు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికే రైతులు పెట్టుబడి గురించి తీవ్ర ఆవేదన ఆందోళనతో ఉన్నారని, పెట్టుబడి కోసం ప్రైవేట్ వ్యాపారులు, వడ్డీ వ్యాపారులు, బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసాను అమలు చేస్తుందా, రైతుబంధును అమలు చేస్తుందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న వడ్లకే బోనస్‌గా రూ. 500 ఇస్తామనడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇచ్చిన హామీలను, ప్రజా సమస్యలను పరిష్కరించాలని రవీంద్ర కుమార్ కోరారు. కాంగ్రెస్‌ప్రభుత్వం వ్యవసాయాన్ని చిన్న చూపు చూస్తుందన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఈసందర్భంగా ఆయన తెలిపారు.

## ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలైన చట్లపల్లి అమూల్యను సత్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**రాజాపేట ప్రభాతవార్త:**

రాజాపేట మండల కేంద్రానికి చెందిన సిద్దు సునీతల కూతురు అయిన చట్లపల్లి అమూల్య ఎంబిబిఎస్‌లో ఉత్తీర్ణురాలు కావడంతో ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. నాలుగు సంవత్సరాల క్రితం ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్షలో ఎంపికైన చట్లపల్లి అమూల్యను బీర్ల ఐలయ్య అప్పట్లో అభినందించి నగదు బహుమతి అందజేశారు. బీర్ల ఐలయ్య ఇచ్చిన స్ఫూర్తితో ఉత్తమ ర్యాంకుతో ప్రభుత్వ కాలేజీలో చదివి ఉత్తీర్ణురాలైన చట్లపల్లి అమూల్యను తిరిగి బీర్ల ఐలయ్య శాల్వాతో సత్కరించి ప్రశంసించారు.



ఈయన వెంట రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, నమిల కేదారి గౌడ్, అంకతి బాలయ్య, మండల యువజన సంఘం అధ్యక్షులు ఇంజ నరేష్ కుమార్, బొద్దుల నగేష్, ఆడెపు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తిరుమలగిరి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రులలో రోగులకు సోమవారం పండ్లు పంపిణీ చేశారు. ముందుగా కేకట్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ.. బీసీల హక్కుల సాధన కోసం మూడున్నర దశాబ్దాలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పోరాటం చేస్తూ విద్యార్థి, యువజనుల పక్షాన, వివిధ కులాల హక్కుల సాధన కోసం పోరాడుతున్న నాయకుడు జాజుల శ్రీనివాస్ ని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు కాసాని శ్యామ్ యాదవ్, వంగరి బ్రహ్మం, మద్దంగుల యాదగిరి, శీలం ఉపేంద్ర గౌడ్, మదూరి శేఖర్, సోమకృష్ణ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## పీఎంగా మోడీ మూడోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా రాజాపేటలో సంబరాలు

**రాజాపేట ప్రభాతవార్త:**



భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ మూడవ సారి ఆదివారం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా రాజాపేట గాంధీ చౌరస్తాలో వేడుకలు చేసారు. తెలంగాణలో ఎంపీగా గెలిచిన గంగాపురం కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు కేంద్ర మంత్రి పదవి కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ ఘనంగా సంబరాలు చేసారు. స్వీట్లు పంపిణీ చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు, మాజీ మండల అధ్యక్షులు బాల్ రెడ్డి, గండ్ల నర్సింగరావు, చల్మనపల్లి లక్ష్మణ్, జన సిద్దులు, చిగుళ్ల బీరయ్య, బీర్రు సురేష్, దిడ్డి సత్యనారాయణ, కోయ మధు, సట్టు రవీందర్, సంగం మధు, సంగం వేణు, శ్రీహరి, సదబోయిన శంకర్, భుక్య శ్రీను, పూస రాజు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

## గౌడ సంఘ ఆధ్వర్యంలో ఘనంగా శేపూరి రవీందర్ జన్మదిన వేడుకలు

**చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త:**



చిట్యాల మున్సిపాలిటీ 1వ వార్డు కౌన్సిలర్ శేపూరి రవీందర్ పుట్టిన రోజు వేడుకలను గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గజమాలవేసి శాలువాలతో కేక్‌కట్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారగోని రమేష్ గౌడ్, కోశాధికారి రేకుల గడ్డ నరసింహ, గౌడ పెద్దలు పుల్లంల కోటయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు వంతంగి వెంకన్న గౌడ్, యూత్ అధ్యక్షుడు మారగోని శ్రవణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బొడ్డు శంకర్‌గౌడ్, కాసుల శంకర్ గౌడ్,పాలకూరి వెంకన్న గౌడ్, తోర్పునూరు మల్లేష్‌గౌడ్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, సభ్యులు వంతంగి కరుణాకర్ గౌడ్, మర్రు నరసింహ గౌడ్, కల్లెం నరేందర్ గౌడ్, బొడ్డు చిరంజీవి గౌడ్, కాసుల ధ్రువ గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్, కొంపెల్లి సైదులు గౌడ్, నరేష్ గౌడ్, కృష్ణ గౌడ్, రవి గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఫోటోగ్రాఫర్‌పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**సంస్థాన్‌నారాయణపురం, జూన్ 10 ప్రభాతవార్త**




ఫోటో గ్రాఫర్‌పై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని ఫోటో గ్రాఫర్లకు రక్షణ కల్పించాలని కోరుతూ సోమవారం ఫోటో గ్రాఫర్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుట్టపాక గ్రామంలో జరిగిన ఓ ఫంక్షన్‌కు ఫోటోలు తీయడానికి వెళ్లిన పూలమోని లింగస్వామి ఫోటోలు తీస్తున్న సమయంలో ఫంక్షన్‌కు వచ్చిన బొల్లెపల్లి రాఘవేంద్ర, పురుషోత్తంలు తమ ఫోన్లో ఫోటోలు తీయమని ఫోటో గ్రాఫర్‌కు ఫోన్ ఇచ్చారు. ఫోటోలు తీయనందుకు అతడిపై బంధువులతో కలిసి దాడి చేశారని, వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఫోటో గ్రాఫర్స్ జిల్లా అధ్యక్షులు మాదవరెడ్డి, రాజశేఖర్, నక్క సంజీవ, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, పాలకుర్ల యాదయ్య, కొండ శ్రీకాంత్, సాయిలు, ఒరగంటి లింగస్వామి, చిలువేరు శంకర్, సాయిబాబా, నీళ్ల శివ, నాగరాజు, మహేష్, శేఖర్ తదితరులున్నారు.

## బిజెపితోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి

**మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్**

**కట్టంగూర్,జూన్ 10,ప్రభాతవార్త** తెలంగాణలో బిజెపితోనే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రిగా మోదీ, కేంద్రమంత్రులుగా తెలంగాణకు చెందిన కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకొని పార్టీ నాయకులతో కలిసి టపాసులు పేల్చారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు కోమటి భాస్కర్, అంతటి సతీష్, శ్రీరామ వీరేశం, చిక్కు బుచ్చిబాబు, చెరుకు నాగరాజు, ఒరుగంటి హరిబాబు,సిద్దగోని మల్లిఖార్జున్‌గౌడ్, పెద్ది సతీష్, బత్తిని నాగరాజు, ఐతగోని శివ, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

మునుగోడు,10జూన్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ 1వ వార్డులోని ఈరాపురి ముత్తమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.సమాచారం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు ముదిరాజ్ సోమవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసే సేవలను ఆదర్శంగా తీసుకొని ఆపదలో ఉన్న కుటుంబాలకు తోచిన సహాయం చేసి అండగా ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మాజీ ఎంపిటిసి వందుల బాస్కర్,మాజీ వార్డు సభ్యులు చిలువేరు సుదర్శన్,రావిరాల కుమారస్వామి, దుబ్బ రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాజుల జన్మదిన వేడుకలు

మునుగోడు,10జూన్,ప్రభాతవార్త:



మునుగోడు అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ జన్మదిన వేడుకలను సోమవారం బిసి యువజన విద్యార్థి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్‌కుమార్, బూడిద మల్లికార్జున్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన కులాల కోసం, బిసి హక్కుల సాధనకోసం నిరంతరం అలుపెరగని పోరాటం చేస్తున్న సామాజిక ఉద్యమ నాయకుడు,పేద విద్యార్థులకు ఆయా ప్రభుత్వాలతో కొట్లాడి ఫీజ్ రియంబర్స్‌మెంట్ పెట్టించిన ఘనత ఆయనదన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి జిల్లా అధికార ప్రతినిధి తోట నర్సింహచారి, బిసి సంఘాల మండల నాయకులు ఈదులకంటి కైలాష్,మునుగోడు కోఆప్షన్ మెంబర్ ఎండి రఫీక్,బిసి యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ,నాయకులు యడవెల్లి సురేష్,పోగుల ప్రకాష్,జాజుల సత్యనారాయణ, జాల శ్రీనివాస్, తిరదాస్ శ్రీనివాస్,లింగస్వామి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను రాబట్టాలి

**గురుకుల పాఠశాలలో మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే బాలు నాయక్**



**దేవరకొండ, జూన్ 10, ప్రభాతవార్త:** గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలను రాబట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు. సోమ వారం పట్టణంలో తన నివాసంలోఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ గురుకు లాల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో ఉన్న గురుకుల పాఠశాలలు, కళాశాలలో మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకొని మెరుగైన సౌకర్యాల కొరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వేలాదిగా మూతపడిన ప్రభుత్వ పాఠశాలలకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పూర్వ వైభవం తీసుకురావడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి,10జూన్,ప్రభాతవార్త:



మండలంలోని మాల్ గ్రామంలో అమ్ములు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆదేపు రజిత,రవి కుమారుడు,కుమార్తె నూతన పట్టువస్త్రాలంకరణ హోత్సవ కార్యక్రమంలో సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో మండల ఎంపిపి భవాని పవన్‌కుమార్,మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,చింతపల్లి మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, నియోజవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ సంజీవరెడ్డి, ప్రజా ప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే

చింతపల్లి,10జూన్,ప్రభాతవార్త:



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒరుగంటి యాదయ్య మాతృమూర్తి ఒరుగంటి నర్సమ్మ కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ సోమవారం వారి స్వగృహంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాగభూషణం,ఎంపిపి భవాని పవన్‌కుమార్, మాజీ సర్పంచ్ ముచర్ల యాదగిరి,తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

చండూరు,10జూన్,ప్రభాతవార్త:



చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో కమ్మంపాటి చంద్రమ్మ,బుచ్చయ్య గౌడ్ కుటుంబానికి గౌడ సంఘం తరుపున సోమవారం 12,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు భీమనపల్లి శేఖర్,బొమ్మగాని కృష్ణయ్య, చెనగాని కిరణ్,తండరి రవి,బొమ్మగాని కిరణ్, గణపతి,తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ అడ్మిషన్ గోడ పత్రిక ఆవిష్కరణ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ అడ్మిషన్ గోడ పత్రికలను ప్రిన్సిపాల్ విజయలక్ష్మి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దోస్త్ అడ్మిషన్లలో మొదటి ప్రాధాన్యతగా గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకుని అధిక సంఖ్యలో విద్యార్థులు అడ్మిషన్లు పొంది కళాశాలలో ఉన్నటువంటి సౌకర్యాలను వినియోగించుకుని ఉన్నత విద్యలను అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసుతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి

..ఆరెకంటి మురళి

చింతపల్లి,10జూన్,ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా నిర్వహించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహణపైౖ కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం చింతపల్లి మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, ఫలితాలపై తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని,ఇందుకు సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు ఒకే విధంగా మార్కులు రావడం నిదర్శనమని తెలిపారు.తక్షణమే కేంద్ర ప్రభుత్వం స్పందించి మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన ప్రకటనలో డిమాండ్ చేశారు.నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై,పేపర్ లీకేజిలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచేత విచారణ జరిపించాలని మురళి డిమాండ్ చేశారు.

## గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

చండూరు,10జూన్,ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చండూరు పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తావద్ద బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు సోమ నర్సింహ, కోమటి వీరేశం, బూతరాజు శ్రీహరి, పిన్నింటి నరేందర్‌రెడ్డి, నకిరేకంటి లింగస్వామి, తడకమళ్ల శ్రీధర్,బోడ ఆంజనేయులు,సోమ శంకర్, మాదగోని స్వామి,పల్లెగొని చంద్రమౌళి,చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, పులకరం నాగరాజు,కటకం నరేష్, చెరుపల్లి కృష్ణ,బూతరాజు దేవదాస్,గన్నవరం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కైలాస్ నేత జన్మదిన వేడుకలు

మునుగోడు,10జూన్,ప్రభాతవార్త:



తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు హైదరాబాద్ గడ్డపై అలుపెరగని పోరాటం చేసిన పున్న కైలాష్‌నేత జన్మదినం సందర్భంగా ఆయన అభిమాని జీడిమడ్ల సునీల్ సులేమాన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధన మునుగోడు ఉద్యమకారులు గుర్రాల పరమేష్,వేదాంతం గోపీనాథ్‌లతో కలిసి సోమవారం మండల కేంద్రంలో ఘనంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో అసువులు బాసిన కుటుంబాలను ఆదుకోవాలని.ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు జీడిమడ్ల బాబు,గుర్రాల సురేష్,నేరటి శ్రీను,యంపళ్ల మహేష్, ఉప్పునూతల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

# చదువొక్కటే ఉన్నత స్థానాలకు చేరుస్తుంది

చిట్యాల, జూన్ 10, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరిని చదువొక్కటే ఉన్నత స్థానాలకు చేరుస్తుందని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. చిట్యాలలో భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి, ఇంటర్ ఇంజనీరింగ్, మెడికల్ ర్యాంకర్లను ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి ఆయన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి పిల్లలమర్రి రాములు, రిటైర్డ్ జడ్జి కుకుడాల లక్ష్మణ్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు విద్యకు అధిక ప్రాధాన్యత నిచ్చి నిధులు కేటాయించాలన్నారు. శ్రమిస్తూ విద్యను అభ్యసించినప్పుడే విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి వెళుతారన్నారు.పేదరికాన్ని జయించాలంటే చదువొక్కటే మార్గమన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు వారు ప్రతిభ పురస్కారాలను అందజేశారు. కుకుడాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రతినిధులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, మిర్యాల ప్రకాష్, జెల్లా సత్తయ్య, పున్న పాండు, చిలుకూరు



ప్రసాద్, శేపూరి శ్రీనివాస్, వలక్తీర్తి రమేష్, తడక మురళి, కుర్రె రవి, గంజి యాదగిరి, కేమ రామకిషన్, మిర్యాల గణేష్, కస్తూరి క్రిష్ణమోహన్, రాపోలు లక్ష్మయ్య పాల్గొన్నారు.




## నేడు ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

నార్కట్‌పల్లి, జూన్ 10 ప్రభాతవార్త

రెండు సంవత్సరాల బిఈడి కోర్సులో ప్రవేశం పొందడానికి మే 23న నిర్వహించిన అర్హత పరీక్ష ఎడ్‌సెట్ 2024 ఫలితాలను నేడు మండలి చైర్మన్ ఆచార్య లింబాద్రి, మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఉపకులపతి నవీన్ మిట్టల్ ఐఏఎస్ చేతుల మీదుగా మధ్యాహ్నం గం.3.30నిలకు విడుదల చేయనున్నట్లుగా కన్వీనర్ ఆచార్య తాళ్ళ మృణాళిని తెలిపారు.

## ఘనంగా పెద్ది సుక్కయ్యగౌడ్ జన్మదిన వేడుకలు

కట్టంగూర్, జూన్ 10,ప్రభాతవార్త



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య జన్మదిన సందర్భంగా కట్టంగూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తొలుత నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం పెద్ది సుక్కయ్యగౌడ్‌ను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. అనంతరం కట్టంగూర్ మాజీ జడ్పీటిసి, ఎంపిటిసి2 మాద యాదగిరి, ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్యలు పెద్ది సుక్కయ్యగౌడ్‌తో కేక్ కట్ చేయించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, ఎంపిటిసిలు వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, పాలడుగు హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, మాజీ సర్పంచులు గడుసు సుధీర్‌రెడ్డి, గోదల వెంకట్‌రెడ్డి, బూరుగు శ్రీను, మాజీ ఎంపిటిసిలు గట్టిగొర్ల సత్తయ్య, చింత వెంకట్‌నర్సు, పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి శివ, సోమగాని రామకృష్ణగౌడ్, కుంభం అనిల్‌గౌడ్, బుచ్చాల వెంకన్నగౌడ్, గాదగోని వెంకన్నగౌడ్, కోమటి దశరథ, మేకల సాంబయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, నాయకులు కానుగు లక్ష్మీనారాయణ,గుండు శేఖర్, ఎరుకల లక్ష్మీనారాయణ, చిలుమల సైదులు, ఊట్కూరు శ్రీను,కాపుగంటి గోపి, పొడిచేటి శ్రీకాంత్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారం ఆనంద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కాపుగంటి నరేష్, మేడి విజయ్, ఐతగోని సైదులుగౌడ్, మద్దెల గణేష్, రెడ్డిపల్లి నాగరాజు, బొమ్మగాని మహేష్, పొడిచేటి జున్ను పాల్గొన్నారు.

## కొమ్ము యాదయ్యకు నివాళులు అర్పించిన మాజి జడ్‌పిటిసి

నార్కట్‌పల్లి, జూన్ 10 ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య అనారోగ్యంతో గత కొంతకాలంగా బాధపడుతూ అకాల మరణం చెందారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ పలువురు మండల నాయకులు ఆయనకు నివాళులు అర్పించారు.మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ ఆర్మీ డిగ్రీ కళాశాలతలో 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవమును ఎయిమ్స్ బీబీనగర్ డా॥నీలోజు సరోజ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తుగా సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళా సాధికారతలో యోగా పాత్ర అనే నేపధ్యాన్ని ముఖ్యాంశంగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ శిక్షణ కార్యరకమాన్ని యోగా కమిటీ ఇంచార్జీ డా॥వందన, నీరజ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డా॥బిటిన్ వర్గీస్ మహిళా సాధికారతతో యోగా ప్రాముఖ్యతను వివరించారు. డా॥గోవిందరావు, డా॥మహేశ్వర్, లక్కిరెడ్డి, హృద్రోగ సమస్యల నివారణలో యోగా పాత్రను



విశ్లేషించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ఆర్.పాండురంగ శర్మ, డైరెక్టర్ రాఖీ చౌహాన్, అధ్యాపక బృందం విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన స్వాన్ సంస్థ

నార్కట్‌పల్లి, జూన్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్ని తరగతులకు చెందిన పూర్వ విద్యార్థుల సంఘం (స్వాన్ సంఘం) పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఎవరికైనా ఎటువంటి సమస్యలు వచ్చినా తమ సహాయ సహకారాలను అందించడానికి కృషి చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇటీవలి పట్టణ కేంద్రానికి చెందిన మాజీ వార్డు సభ్యులు చేసూరి రాజు పాము కాటుకు గురై మృతి చెందారు.విషయం తెలుసుకున్న స్వాన్ సంస్థ సభ్యులు రాజు కుటుంబానికి అండగా నిలిచేందుకు తమ వంతు సహకారంగా కొంత విరాళాన్ని సేకరించారు.ఆదివారం రాజు కుటుంబానికి రూ.52 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి వారికి తమ సంతాపాన్ని తెలిపారు.కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు మామిళ్ళ సత్తిరెడ్డి, సభ్యులు మెరుగు శ్రవణ్, దామెర నవీన్, కన్నెబోయిన నరసింహ, గుడూరు అంజిరెడ్డి, మామిడి సుధాకర్ రెడ్డి, అంతటి రవి, పులిజాల నర్సింగ్ రావు, సంధ్య, జానయ్య, అమరేందర్, వెంకన్న, రాజు, మాధవి, జ్యోతి, శంకర్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు కిట్లపంపిణీ

డిండి, జూన్ 10,ప్రభాతవార్త

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని ఎన్‌యస్‌యు రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ యువతకు పిలుపునిచ్చారు. సోమవారం డిండి మండలంలోని ఎర్రగడ్డతండాకు చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పున్న దినేష్ మాట్లాడుతూ యన్ఎస్ యుఐ ఎల్లవేళలా విద్యార్థులకు,యువతకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో బాదమోని శ్రీనివాస్ గౌడ్, మూడావత్ రవి, మూడావత్ కృష్ణ, మూడావత్ మల్లేష్‌నాయక్, ఖాయ్యూమ్, ఉమర్, మూడావత్ సతీష్, పాండు,జైపాల్ ,సందీప్‌రెడ్డి, నూకం శ్రీను, డిండి పట్టణ అధ్యక్షులు అజయ్, సోహెబ్ శ్రీకాంత్, ఎదురు శివ, తదితరులు పాల్గొన్నారు.



## సత్తార్ భాయి మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి, జూన్ 10 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీకి చెందిన సత్తార్ భాయ్ గత కొన్ని సంవత్సరాలుగా తన తాత తండ్రులతో కలిసి టెంట్ హౌస్, పండ్ల వ్యాపారం చేస్తూ అందరికీ నోట్ల నాలుకలా ఉండి సత్తార్ భాయ్ గా అందరికీ ఆప్తునిలా ఉన్న సత్తార్ఆదివారం అనారోగ్యంతో అకాల మరణం చెందారు.మండల కేంద్రానికి చెందిన పలువురు నాయకులు, ప్రముఖులు ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.మండల మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య ఆయన మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట జాల సైదులు, జహంగీర్ పాషా, గ్రామస్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు

తిరుమలగిరి ప్రభాతవార్త:



తిరుమగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భువనగిరి పార్లమెంట్ సభ్యునిగా నూతనంగా ఎన్నికైన చామల కిరణన కుమార్ రెడ్డిని సోమవారం కలిశారు. కలిసిన వారిలో స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యులు సంకెపెల్లి సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొండల్ రెడ్డి, ఖలీల్ ఉన్నారు.

# నీట్ యుజి ఫలితాలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరపాలి

**-ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను**

**- నేషనల్ టెస్టింగ్ ఏజన్సీ డైరెక్టర్ జనరల్ సుభోధకుమార్**

**దిష్టిబొమ్మ దగ్ధం**

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*



వైద్య కళాశాలల్లో ప్రవేశం కోసం నిర్వహించిన నీట్, యుజి ఫలితాల అవకతవకలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలుతీసుకోవాలని, ఇంటర్మీడియట్ మార్కుల ఆధారితంగా విద్యార్థులకు వైద్య కళాశాలల్లో సీట్లు కేటాయించాలని ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను డిమాండ్ చేశారు. సోమవారం నేరేడుచర్లలో నేషనల్ టెస్టింగ్ ఏజనీ్స డైరెక్టర్ జనరల్ సుభోధకుమార్ దిష్టిబొమ్మను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ టెస్టింగ్ ఏజనీ్స ఈనెల 4వ తేదీన నీట్, 2024 ఫలితాలను ప్రకటించిందని, అయితే ఈ ఫలితాలలో 67 మందివిద్యార్థులు 720 మార్కులు పొందారని, ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎలా అగ్రస్థానంలో నిలిచారనే దానిపై వివాదం నెలకొందన్నారు. హర్యానాలోని పరీక్ష కేంద్రంలో ఒకే గదిలో పరీక్ష రాసిన విద్యార్థుల్లో పక్కపక్కనే కూర్చున్న వారిలో 8 మంది విద్యార్థులకు 720కి 720 మార్కులు రావడం ఈ పరీక్షలో ప్రశ్నపత్రం లీక్ అయిందా.. లేక మాస్ కాపియింగ్ జరిగిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొంత మంది విద్యార్థులకు గ్రేస్ ఇచ్చామని చెపుతున్నా నేషనల్ టెస్టింగ్ ఏజనీ్స ఏ ప్రాతిపదికన గ్రేస్ మార్కులు ఇచ్చారో చెప్పకపోవడం పట్ల విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. 720 మార్కులకు గాను నీట్, యుజి పరీక్షలను పెన్. పేపర్ విధానంలో నిర్వహించారని, ఈ పరీక్షలో నెగిటివ్ మార్కులు ఉన్నాయన్నారు. ప్రతి ప్రశ్నకు సరైన సమాధానానికి 4 మార్కులు, తప్పుసమాధానానికి 1 నెగిటివ్ మార్కు ఉంటుందని అటువంటి పరిస్థితుల్లో ఎవరైనా అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం రాస్తే వారికి 720 మార్కులు వస్తాయన్నారు.ఎవరైనా ఒక ప్రశ్నను వదిలేస్తే 4 మార్కులు తగ్గి 716 మార్కులు వస్తాయి. ఎవరైనా ఒక ప్రశ్నకు తప్పుగా సమాధానం ఇస్తే అతనికి 4 మార్కులతోపాటు తప్పుసమాధానానికి 1 మార్కు తగ్గి అంటే మొత్తం 5 మార్కులు తగ్గి 715 మార్కులువస్తాయి. కానీ ఈసారి నీట్, యుజి పరీక్షలు కొంత మంది విద్యార్థులకు 718,719 మార్కులు రావడం పట్ల అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయనా్నరు. ఈ వివరణపై తాజాగా ఎన్‌డిఏ వివరణ ఇచ్చిందని, కొన్ని కేంద్రాల్లో పరీక్ష నిర్వహణలో జాప్యం జరిగిందని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని, వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం కోసం గ్రేస్ మార్కులు ఇవ్వడం, అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారని వారికి కలిగిన నష్టాన్ని భర్తీ చేయడం గ్రేస్ మార్కులు ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ చెప్పడం సిగ్గు చేటన్నారు. ఇలా గ్రేస్ మార్కులు పొందిన వారిలో మైనస్ 20నుంచి 720 వరకు మార్కులు వచ్చిన విద్యార్థులు ఉన్నారన్నారు. గ్రేస్ మార్కులు ఇవ్వడంపై ఎన్టీఏ వివరణ సంతృప్తిగా లేదని విద్యార్థులు ఎంత సమయం కోల్పోతే ఎంత గ్రేస్ మార్కులు ఇచ్చారో ప్రాతిపదికన వివరించాలని వారు డిమాండ్ చేశారు. నీట్, యుజి పరీక్ష రాసిన విద్యార్థుల సందేహాలు ఎన్‌డిఏ నివృత్తి చేయాలని అప్పుడే పరీక్ష పారదర్శకంగా జరిగినట్లుగా అందరు భావిస్తారని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మాజీ నాయకులు బెల్లంకొండ గోవిందుగౌడ్, నాయకులు కొమరాజు వెంకట్, శివ, పండు,జయంత్, యశ్వంత్, రాహుల్, నరసింహ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*హుజూర్‌నగర్‌రూరల్ జూన్ 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలం వేపలసింగారంలో ఆర్‌సిఎం పాఠశాల 1995-96 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో భాగంగా నాడు విద్యాబోధన చేసిన టీచర్లను, సిస్టర్లను సాదరంగా ఆహ్వానించి వారితో జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు టీచర్లు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషం కలిగించిందని విద్యార్థులతో పాటు తమ పూర్వ అనుభవాలను గుర్తు తెచ్చుకొని ఆనందాన్ని వ్యక్త పరిచారు. తదుపరి పూర్వ విద్యార్థులు తమ గురువులను సన్మానిస్తూ వారికి గౌరవప్రదంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ శ్రీనివాస్ సారు చంద్రంసార్, టెక్లా సిస్టర్, పద్మావతి టీచర్, లీలా టీచర్, అనిత సిస్టర్, భవాని టీచర్, ఆర్పీఎంహెచ్ఎన్ సిస్టర్స్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాహనాలు తనిఖీ చేసిన పోలీసులు

*తిరుమలగిరి ప్రభాతవార్త:*



త్వరలో జరగబోయే బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నాగారం సీఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చెక్ పోస్టును తిరుమలగిరి ఎక్స్ రోడ్ తెలంగాణ చౌరస్తాలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాలుగు జిల్లాలకు కూడలి అయిన తిరుమలగిరి తెలంగాణ చౌరస్తా వద్ద ఇతర ప్రాంతాల నుండి హైదరాబాద్ తరలి వెళ్తున్న వాహనాలతో పాటు ఎలాంటి అనుమతి లేకుండా గోవులను తరలిస్తున్న వాహనాలను తనిఖీ చేసి రశీదులను పరిశీలించారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా సూర్యాపేట జిల్లా ఎస్పీ ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో చెక్ పోస్టును ఏర్పాటు చేసి తమ సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్నామని చెప్పారు. ఎవరైనా అక్రమంగా గోవులతో పాటు ఇతర సామాగ్రిని తరలిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ, అర్వపల్లి ఏఎస్ఐ రామకోటితో పాటు సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే తమ చిన్నారులను చేర్పించండి

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలలోనే తమ చిన్నారులను చేర్పించాలని మండలంలోని కల్లూరు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, నేరేడుచర్ల జడ్‌పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు బట్టు మధులు కోరారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం లో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం కోసం ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. దీనికి తోడు పుస్తకాలు, నోటుబుక్స్ , దుస్తులు అందించడంతోపాటు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధిస్తున్నందున తల్లిదండ్రులు తమ చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్య క్రమంలో కల్లూరు ప్రాథమిక పాఠశాల ప్రధా నోపాధ్యాయులు వెంకటనర్సయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారావు, స్రవంతి, రవికుమార్, కృష్ణ, ప్రసాద్, శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నుండి అక్రమంగా మట్టి తోలకం



*తిరుమలగిరి ప్రభాతవార్త:*

ప్రభుత్వ అనుమతులు లేకుండా వారి పలుకుబడితో అక్రమార్కులు చెరువు మట్టిని దర్జాగా విక్రయిస్తున్నారు. అడ్డూ అదుపు లేకుండా పోయిందని మండల ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి మండలంలోని పలు గ్రామాలలో ఇష్టానుసారంగా, చెరువుల్లో మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. సమస్యను రెవెన్యూ, ఇబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన తమ పరిధి కాదని ఎవరికి వారు సమాధానం చెబుతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఊరు పక్కనే ఉన్న పెద్ద చెరువులో సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు చెరువుల్లోని మట్టిని తరలిస్తున్నారు. గ్రామస్తులు పర్మిషన్ ఉందని రాజకీయ పలుకుబడితో ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూడికతీత మట్టిని రైతులు తమ పొలాల్లో పోసుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇదే అదనుగా కొందరు వ్యక్తులు ఏకంగా జేసీబీలతో చెరువుల్లో మట్టిని ట్రాక్టర్లతో తరలిస్తు డబ్బులు దండుకుంటున్నారు. తవ్వకాలు ఆపి చర్యలు తీసుకోవాలని మండల, మున్సిపాలిటీ ప్రజలు కోరుతున్నారు. ఈ క్రమంలో మండల తహసిల్దార్‌ను వివరణ కోరగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు.



# పెట్రోల్ బంకు నిర్వాహకులకు లేదు జంకు

**నల్గొండ అర్బన్, జూన్ 10, ప్రభాతవార్త:**
అధికారుల తూతూ మంత్ర తనిఖీలతో పెట్రోల్‌బంకుల నిర్వహకులకు భయం అనేది లేకుండా పోయింది. రీడింగ్ మీటర్‌ను ట్యాంపరింగ్ చేస్తూ వాహనదారులను దోచుకుంటున్నారు. ఒక వైపు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే, బంకు నిర్వహకులు ఎప్పటిలాగానే పెట్రోల్ దోపిడికి పాల్పడుతున్నారు. గతంలో ఎన్నోసార్లు పెట్రోల్‌బంక్ నిర్వహకులు చేస్తున్న మోసాలకు ప్రజలు అధికారుల దృష్టికి తీసుకుపోయినా, అప్పటి మటుకే కంటి తుడుపు చర్యలు తీసుకుంటూ చేతులు దులుపుకుంటున్నారు. తర్వాత అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో విచ్చలవిడిగా పెట్రో దోపిడి చేస్తున్నారని వాహనదారులు గగ్గోలు పెడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. జిల్లాలో 200లకుపైగానే పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. జిల్లా కేంద్రంలో 25కుపైగా పెట్రోల్ బంక్‌లు ఉండగా గ్రామీణ ప్రాంతాల్లో, మండల కేంద్రాల్లో మిగతా పెట్రోల్ బంక్‌లున్నాయి. రోజుకు పెట్రోల్ 1.80లక్షల లీటర్లు, డిజిల్ 1లక్ష పైగా లీటర్లు విక్రయిస్తున్నారు. వీటిని పౌరసరఫరాల శాఖ, తూనికలు, కొలతలశాఖ, రెవిన్యూ విభాగాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలి. తహాశీల్దార్‌లు,ఆర్డీవోలు తరచూ తనిఖీలు చేయాల్సి ఉండగా, వారు అటువైపున తనిఖీలు చేసే పనే మరిచిపోయారు. ఇతర కార్యకలపాల్లో నిమగ్నమవుతూ తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు కనీస సౌకర్యాలు కల్తీవంటి వాటిపై నిఘా ఊసే లేదు.

**– డిజిటల్ మీటర్లలోనూ చిల్లులే**

ప్రతి బంక్‌లో డిజిటల్ యంత్రాలను బిగించాలని ప్రభుత్వం స్పష్టం చేసిన గరిష్ట బంక్‌ల్లో డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశారు. మిగితా బంక్‌ల్లో ఇంకా డిజిటల్ మీటర్లు అమర్చలేదు. సాక్షాత్తు ఉన్నతాధికారులు ఉండే జిల్లా కేంద్రంలోని కొన్ని బంక్‌లో ఇదే నిర్లక్ష్యం కొనసాగుతుంది. పెట్రోల్,డిజిల్ పోయించుకునేందుకు బంక్ వద్దకు వెళ్లినప్పుడు నిర్ణిత రుసుము 10పైసలు మొదలుకొని 50 పైసల వరకు తక్కువకు మీటరు వద్దనే నిలిపివేస్తున్నారు. దీంతో లక్షలాది రూపాయల చిల్లర దోపిడి జరుగుతుంది. డిజిటల్ మీటర్లలోనూ అక్రమాలు చోటు చేసుకోవడం విమర్శలకు తావిస్తోంది. వాహనదారులు కోరిన విధంగా పెట్రోల్ పోసే ఆపరేటర్లు , ఫీడ్ చేయకుండా పోయవలసి ఉండగా, తమకు సమయం తక్కువ ఉందని వాహనదారులు ఎక్కువ సంఖ్యలో ఉండడం ఫీడ్ చేసి వాహనదారులకు పెట్రోల్ పోయడంతో పెట్రోల్ తక్కువ వస్తుందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఫీడ్ చేయకుండా పోయాలని వాహనదారులు కోరుతున్నప్పటికి బంక్ నిర్వాహకులు ఆపరేటర్లు కుమ్మకై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అలాగే డిజిటల్ మీటర్ల బిగింపులోనూ తూనికలు, కొలతల శాఖ అధికారులు కొందరు బంక్‌ల యాజమాన్యాలతో కుమ్మకై తక్కువ కొలతలు వచ్చేలా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**– కానరాని కనీస సౌకర్యాలు**

జిల్లాలోని చాలా పెట్రోల్ బంక్‌ల్లో కనీస సౌకర్యాలు ఎక్కడా కానరావడం లేదు. నిబంధనల ప్రకారం త్రాగునీరు, గాలి నింపే యంత్రం, మరుగుదొడ్డి ఏర్పాటు చేయాలి. విశ్రాంతి తీసుకునేందుకు వసతి ఏర్పాటు చేయాలి. వీటికి ఎలాంటి రుసుము వసూలు చేయరాదు. వాహనాలకు ఉచితంగా గాలినింపే పరికరాలు తప్పనిసరి. టైర్‌లలో గాలి ఒత్తిడి సరిగ్గా లేకపోవడంతోనే ఇందనం అత్యధికంగా వినియోగం అవుతుంది. డిజిటల్ మీటర్లను అన్ని బంక్‌ల్లో బిగించాలని చమురు సంస్థలు గతంలోనే ఆదేశించిన ఇంకా కొన్ని బంక్‌ల్లో పూర్తిస్థాయిలో డిజిటల్ మీటర్లను బిగించలేదు. 24గంటల బంక్‌లను నిర్వహించాల్సి ఉండగా ఎక్కడ అమలు కావడం లేదు. నల్గొండ పట్టణాలను కొన్ని పెట్రోల్ బంక్‌ల్లో బోర్డు మీద టైర్లలో గాలి ఉచితం అని డబ్బులు వసూలు చేసేందుకు వ్యక్తిని పెట్టడం గమనార్హం. బంక్‌కు సంబందించిన భూమి వివరాలు, లీజ్ అగ్రిమెంట్, పట్టణంలో అయితే మున్సిపల్ సంస్థ అనమతులను రెవిన్యూశాఖ పరిశీలించాల్సి ఉంటుంది. అలాగే పౌర సరఫరాలశాఖ సరైన వసతులను, నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేయాలి. కొలతల పరిశీలన డిజిటల్ మీటర్లు ఉన్నాయా? అనే కోణంలో తూనికల, కొలతల శాఖ ప్రతినిధులు తనిఖీలు చేపట్టాలి కాని సిబ్బంది లేరనే సాకుతో కాలం వెల్లదీస్తున్నారు. పెట్రోల్ బంక్‌ల నిర్వహణ వాహనదారులకు స్వచ్ఛమైన పెట్రోల్ అందించే విషయంలో తనిఖీలు నిర్వహించవలసిన శాఖల అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారు. పెట్రోల్ బంక్‌ల్లో డీలర్‌పేరు, ఫోన్‌నెంబర్, డిఎస్‌వో, వారి సెల్‌ఫోన్ నెంబర్లు, వెబ్‌సైట్ అడ్రస్, టోల్‌ఫ్రీనెంబర్ వినియోగదారులకు కనిపించేలా ఉండాలి, కానీ అధికంగా బంక్‌ల్లో వీటిని ఏర్పాటు చేయలేదు. అన్ని బంక్‌ల్లో హైడ్రోమీటర్, ఫిల్టర్ పేపర్, ఐదు లీటర్ల క్యాన్‌లు సిద్ధంగా ఉంచాలి అనేక చోట్ల అందుబాటులో ఉంచడం లేదు. బ్లూటూత్ ద్వారా తూకంలో మోసాలు చేస్తున్నారని తెలుస్తుంది. జిల్లాలో ఆయా పెట్రో బంకుల్లో పనిచేసే ఆపరేటర్లకు నిర్వాహకుడు ఇచ్చే వేతనం కంటే పైన దొరికే సంపాదన ఎక్కువగా ఉంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. జిల్లాలో జైళ్లశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకుల్లో కూడా ఇదే తంతు కనిపించడం గమనార్హం.

## నిద్రావస్తలో తనిఖీల శాఖలు

## ఉచిత సేవలు ఉత్తమాటే..

## నాణ్యతా పరీక్షల పరికరాలెక్కడ..?

# భీమా చెక్కుల పంపిణీ

## రక్షణ కవచం భీమా సౌకర్యం



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
గులాబీ జెండా గుండెకు హత్తుకొని నిత్యం ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యే కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని క్యాంప్ కార్యాలయంలో తన నియోజకవరగనంలో ప్రమాదవశాత్తు మరణించిన ముగ్గురు బీఆర్‌ఎస్ కుటుంబ సభ్యులకు రెండు లక్షల చొప్పున బీమా చెక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గులాబీ సైనికులకు రక్షణ కవచంల భీమా ఉపయోగపడుతుందని అన్నారు. కష్టసుఖాల్లో తోడుంటూ కుటుంబాలకూ బీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నదని అన్నారు. కష్టకాలంలో తమను ఆదుకున్న బీఆర్‌ఎస్ పార్టీకి రుణపడి ఉంటామని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. తమకు బీమా పరిహారం అందేలా కృషి చేసిన జగదీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన చట్టాలపై శిక్షణ






**ప్రభాతవార్త, సూర్యాపేట:**
నూతన చట్టాలపై ప్రతి పోలీసు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి, దీనికోసం జిల్లా పోలీసు సిబ్బందికి అందరికీ విడతల వారీగా వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయం నందు శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈ తరగతులు సీనియర్ హైకోర్టు అడ్వకేట్, సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, తెలంగాణ పోలీస్ అకాడమీ అధ్యాపకులు డాక్టర్ సాంభ మూర్తి హాజరై వారంర రోజులు శిక్షణను ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. నూతన చట్టాలు అమలు చేయడానికి ప్రతి అంశంపై సిబ్బందికి అవగాహన నైపుణ్యం ఉండాలని, అప్పుడే ఖచ్చితంగా నూతన చట్టాలను అమలు చేయగలుగుతాం అని అన్నారు. కావున పోలీసు సిబ్బంది, అధికారులు ప్రతి ఒక్కరూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిబ్బంది అందరూ శిక్షణకు షెడ్యూల్డ్ ప్రకారం హాజరు కావాలని తెలిపారు.

# నేడు హుజూర్‌నగర్‌లో విద్యుత్ అంతరాయం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త**
మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలో హుజూర్‌నగర్– మఠంపల్లి రోడ్డు విస్తరణలో భాగంగా విద్యుత్ స్థంభాలను పక్కకు జరిపే కార్యక్రమం ఉండటం వల్ల పట్టణంలోని రెడ్డి బజార్, అంబేద్కర్‌కాలనీ, మఠంపల్లి బైపాస్ రోడ్డు ప్రాంతాల్లో లక్కవరం , అనుములగూడెం రహదారి ప్రాంతాల్లో ఉదయం 8గం.లనుంచి మధ్యాహ్నం 1 గం.వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాంప్రసాద్ తెలిపారు.


# డిసిసిబి ఛైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి నోటీసు

## డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు

## 14 మంది డైరెక్టర్లు క్యాంపులో.. ఈనెల 20న అవిశ్వామా?

## డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే నిర్ణయం

**నలగొండఅర్బన్, జూన్ 10,ప్రభాతవార్త**
నల్గొండ జిల్లాలో బిఆర్‌ఎస్‌పార్టీకి మరో ఎదురుదెబ్బ తగలనుంది. అసెంబ్లీ ఎన్నికలలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒకే ఒక్క బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే సూర్యాపేట నుండి మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి ఉండగా , మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బిఆర్‌ఎస్ పార్టీ పోటీచేసిన రెండు పార్లమెంటు స్థానాలలో కారు పార్టీ మూడో స్థానానికి పరిమితమైంది. నేడు నలగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి సభ్యులు రంగం సిద్ధం చేశారు. నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిపై సోమవారం 14మంది డైరెక్టర్లు కలెక్టరేట్లోని డిసిఓ కిరణ్‌కు అవిశ్వాస తీర్మానానికి సంబంధించిన నోటీసును అందజేశారు. అనంతరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు మునుగోడు పిఎసిఎస్ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో క్యాంపు తరలివెళ్లారు. సహకార బ్యాంకులో మొత్తం 19మంది సభ్యులు ఉండగా తమకు 2/3 సభ్యుల మద్దతు తమకే ఉందన్నారు. డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఒంటెద్దు పోకడలతోనే ఆయనపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడుతున్నట్లు సభ్యులు తెలిపారు. సహకార ఉద్యోగుల బదిలీలలో ఛైర్మన్ మహేందర్‌రెడ్డి ఏకపక్ష నిర్ణయంతో సహకార బ్యాంకు డైరెక్టర్లు విసికి వేసారినట్లు పేర్కొన్నారు. బ్యాంకు వైస్ ఛైర్మన్ గా ఉన్న ఎసిరెడ్డి దయాకర్ రెడ్డి మద్దతు కూడా తమకే ఉందని అతను విదేశాలలో ఉన్నందున క్యాంపులో భాగస్వామ్యం కావడం లేదని వారు తెలిపారు. ఈనెల 20వ తేదీన జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కార్యాలయంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే అవకాశం ఉందని తెలిపారు. రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని కుంభం శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. అవిశ్వాసానికి ముందుగానే ప్రస్తుత ఛైర్మన్ గా ఉన్న గొంగిడి మహేందర్ రెడ్డి రాజీనామా చేసేందుకు సిద్ధమవుతున్నట్టు సమాచారం. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు గుమ్మల మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ అబ్బ గోని రమేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకూరి రమేష్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న ఛైర్మన్ దపంతులు

**ఆలేరు ప్రభాతవార్త:**
ఆలేరు మున్సిపల్ ఛైర్మన్ వస్పరి శంకరయ్య జన్మదిన వేడుకలు సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజేశ్వరి స్వామి జన్మదిన వేడుకుల పురస్కరించుకొని సోమవారం రాజన్న సన్నిధిలో ఛైర్మన్ దంపతులు కోడను కట్టేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులచే వేద ఆశీర్వచనం అందుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మా ఇంటి దైవం రాజన్న అన్ని ప్రపతి ఏటా వేములవాడ కొచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటామని స్వామివారి ఆశీస్సులతో ఉన్నత స్థాయికి ఎదిగామని తెలిపారు.



# ఎన్నికల హామీలను అమలు చేయాలని ఎంసిపిఐ(యు) అధ్వర్యంలో ధర్నా

### రాష్ట్ర కార్యదర్శి వస్కుల మట్టయ్య

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*

ఎన్నికల్లో ప్రకటించిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు వస్కుల మట్టయ్యఅన్నారు. సోమవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్రకమిటీ పిలుపు మేరకు ధర్నా నిర్వహించారు. అనంతరంఆయన మాట్లాడుతూ గత పదేళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించడంలోపూర్తిగా విఫలమైందన్నారు. నిత్యావసర ధరలు, విద్య నిరుద్యోగం లాంటి సమస్యలను పూర్తిగా విస్మరించిందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు నమ్మకంతో విశ్వాసంతో ఉన్నారన్నారు.వృద్ధులకు 4వేలు, వికలాంగులకు 6వేల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని, ప్రతి మహిళకు రూ.2500ఇవ్వాలని, గ్యాస్ సిలిండర్ రూ.500లకే నేరుగా లబ్దిదారులకు అందించాలన్నారు. రైతులకు




రెండు లక్షల రుణమాఫీతక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, భరత్, జ్యోతి, మోహన్‌నాయక్, అనూక్, అశీర్వాదం, సైదులు, నాగయ్య, సందీప్, గుర్వయ్య, లింగమ్మ, రమణ, రామకృష్ణ, శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లల వివరాలను నమోదు చేసుకోవాలి

### -మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*

అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న పిల్లలందరి వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అ న్నా రు.పట్టణంలోని అంగన్‌వాడీ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ టీచర్ల సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేలో ఉన్న పిల్లలందరికి నాణ్యమైన ఎత్తు, బరువులను తీసి ఎన్ఎచ్‌టిఎస్ యాప్ సర్వేలో గుర్తించాలని టీచర్లనుఉదేశించారు. కొత్తగా ఇచ్చిన వెయింగ్‌మెషీన్స్ ఉపయోగించి, అందరూ సరైన పద్దతుల్లో ఖచ్చితంగా బరువులను గుర్తించాలన్నారు. తీవ్రలోపపోషణ, అతితీవ్రలోప పోషణ కలిగిన పిల్లలను గుర్తించి వారికి బాలామృతం ప్లస్ అందించి పోషకాహార లోపాన్ని నివారించాలన్నారు.పిల్లలకు, తల్లిదండ్రులకు ప్రీస్కూల్ విద్య పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి డిఎస్



రమాదేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు రేవతి, మాధవి, పద్మ,లీలాకుమారి, రాధిక, సుశీల, నజీమాబేగం, బ్లాక్ కో-ఆర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని స్టేట్, నేషనల్ హైవేలపై ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీస్, హైవే సేఫ్టీ అధికారులు చర్యలు చేపట్టాలనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదాలు జరిగే జోన్‌లైన్ వేములపల్లి,శెట్టిపాలెం, అన్నపురెడ్డిగూడెం, ఏడుకోట్లతండా, రామచం ద్రగ వాడెం, నందిపాడ్‌బైపాస్, చిల్లాపురం, చింతపల్లి బైపాస్, ఈదులగూడ బైపాస్, గూడూరు జంక్షన్లను మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హైవేల పరిధిలోని జంక్షన్ల వద్ద పరిమితికిమించిన వేగంతో వెహికల్స్ నడపడంతో వాహనదారులతో పాటు పాదాచారులు ప్రాణాలను కోల్పోతున్న పరిస్థితి



నెలకొందన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వారి వెంట సిఐలు సుధాకర్, నాగార్జున, వీరబాబు, ఎస్ఐలు కృష్ణయ్య, నరేష్‌కుమార్, రవికుమార్, విజ య్‌కుమార్‌లున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, మెరుగైన సదుపాయాలు

*ఆలేరు (ప్రభాతవార్త):*



ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన విద్య, మెరుగైన సదు పాయాలు అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మారుపల్లి జ్యోతి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమ వారం మండల పరిధిలోని గొలనుకొండ గ్రామంలో బడిబాట కార్యక్రమ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు స్కూల్ యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిచ్చిపాల మల్లయ్య, రాజ్ కుమార్, గౌస్ మియా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*

అర్హులైన ఎస్సీ యువతీ, యువకులకు ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో నిర్వహిస్తున్న నిర్ణీత కాల పరిమితి శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగంచేసుకోవాలని నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ సిహెచ్ సైదులు తెలిపారు. సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నైపుణ్య అభివృద్ధి శిక్షణ సెంటర్ ఫర్ నర్సెస్ వారు పదవ తరగతి విద్యార్హతతో జనరల్ డ్యూటీ అసిస్టెంట్, మెడికల్‌ల్యాబ్ టెక్నీషియన్స్ (4నెలలు), ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్(3నెలలు), ఇంటర్ విద్యార్హతతో డైలీ సిస్ టెక్నీషియన్(3నెలలు)కాల పరిమితితో కూడిన శిక్షణ కార్యక్రమంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పించబడుతుందన్నారు. అర్హులైన ఎస్సీ నిరుద్యోగ యువతీ, యువకులు ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు సమాచారం కొరకు సెల్: 9848581100, 9515651160 నెంబర్లలో స్థానిక రెడ్డీకాలనీ (బ్రిలియంట్(పాత) స్కూల్‌లో సంప్రదించాలన్నారు.

## మిర్యాలగూడ వార్త

# మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి బిసిలకే కేటాయించాలి

### -బిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవిని బిసిలకే కేటా యించాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెం ట్‌తిరుమలగిరి అశోక్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో అత్యధికంగాఉన్న బిసి జనాభా ప్రకారం నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులు బిసిలకు దక్కడం లేదన్నారు. ఏ రాజకీయ పార్టీగెలిచినప్పటికీ బిసిలను ఓటు బ్యా ంక్‌గా వాడుకుంటున్నారే తప్ప బిసిలకు పదవులు ఇవ్వడం లేదన్నారు. బిసిలను అణచివేత ధోరణికిగురి చేస్తే బిసిలందరూ ఐక్యంగా పోరాడేందుకు కార్యచరణ ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిలకల ము రళీయాదవ్, అర్వపూడి శ్రీనివాస్,సిద్దంరాజు, నరేష్,గంగాధర్, హరిగౌడ్, ఉపేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికను అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో ఎస్సీ స్మశానవాటికను అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూసోమవారం గ్రామస్తుల అధ్వర్యంలో తహశీల్దార్ హరిబాబుకు విన తిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మం డలంలోనితడకమళ్ల నుండి రాయినిపాలెం చివరి వరకు మూసీకాలువ ద్వారా రైతులకు నీరు అందుతుందని, అట్టి కాలువను కొందరు రైతులు అక్రమంగాకబ్జా చేస్తున్నారన్నారు. ఎస్సీల స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద సైదులు, మంద శివ, నాగేశ్వర్‌రావు,ఇంద్రపల్లి గుర్వయ్య, యేసయ్య, మచ్చ నాగయ్య, నగేష్, ఇంద్రపల్లి అభి తదితరులు పాల్గొన్నారు.


# స్మశానవాటికను అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

*మిర్యాలగూడ, జూన్ 10 (ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డిగూడెం గ్రామంలో ఎస్సీ స్మశానవాటికను అక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూసోమవారం గ్రామస్తుల అధ్వర్యంలో తహశీల్దార్ హరిబాబుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోనితడకమళ్ల నుండి రాయినిపాలెం చివరి వరకు మూసీకాలువ ద్వారా రైతులకు నీరు అందుతుందని, అట్టి కాలువను కొందరు రైతులు అక్రమంగాకబ్జా చేస్తున్నారన్నారు. ఎస్సీల స్మశానవాటిక కోసం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద సైదులు, మంద శివ, నాగేశ్వర్‌రావు,ఇంద్రపల్లి గుర్వయ్య, యేసయ్య, మచ్చ నాగయ్య, నగేష్, ఇంద్రపల్లి అభి తదితరులు పాల్గొన్నారు.

# ఫొటోగ్రాఫర్ రంజిత్ మృతికి కారణమైన వ్యక్తుల అరెస్ట్

## భార్య స్వప్న, అత్త నాగమణి, అన్న చంద్రశేఖర్, దుర్గాప్రసాద్‌ల అరెస్ట్

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన చిట్టిపోలు రంజిత్‌కుమార్ ఆత్మ హత్యకు కారణమైన నలుగురిని సోమవారం హుజూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపారు. ఈ కేసు విషయంలో సిఐ చరమందరాజు మాట్లాడుతూ రంజిత్‌కుమార్ 14 సంవత్సరాల కిందట మండలంలోని శ్రీనివాసపురంకు చెందిన స్వప్నను ప్రేమించి వివాహం చేసుకున్నాడని తెలిపారు. వారికి ఇద్దరు కుమార్తెలు 12 సంవత్సరాల వర్షిత, 9 సంవత్సరాల జశ్విత‌లు ఉన్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం నూతనంగా రేషన్ షాపు మంజూరై స్వప్నకు డీలర్ షిప్ రాగా పట్టణంలోని సీతారాంనగర్‌లో రేషన్ షాపు నడుపుతున్నట్లు తెలిపారు. ఆరు నెలల క్రితం పట్టణానికి చెందిన పద్మశాలీ యువకుడు దుర్గాప్రసాద్‌తో వివాహేతర సంబంధం ఏర్పడిందని ఈ విషయంలో పలుమార్లు రంజిత్‌కుమార్ భార్య స్వప్నను దుర్గాప్రసాద్‌ను హెచ్చరించినా ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. దీంతో భార్య భర్తల మధ్య తగాదా కుటుంబ తగాదాగా మారి ఈ విషయంలో అత్త రాచకొండ నాగ మణి, బావమరిది చంద్రశేఖర్, ప్రియుడు దుర్గాప్రసాద్, భార్య స్వప్నలు తిట్టడమే గాకుండా కొట్టడం జరిగింది. ఈ విషయంలో రంజిత్‌కుమార్ ఒక సెల్ఫీ వీడియో ను స్నేహితులకు, ఇతర కుటుంబ సభ్యులకు తన భార్య చేస్తున్న అక్రమ సంబంధ విషయాలు, అత్త, బావమరిది, దుర్గాప్రసాద్ వేధిస్తున్న విషయం తెలపడం జరిగింది. వీడియో విషయంలో ఇంటిలో ఘర్షణ కాగా అతనిని మరల కొట్టి ఇంటిలోనుండి వెళ్లగొట్టారు. ఈ క్రమంలో ఈనెల 7న తన కూతుళ్లను చూసుకునేందుకు వచ్చి ఇంటిలో గొడవ పడగా అదేరోజు భార్య స్వప్న తన భర్త రంజిత్‌కుమార్‌పై కేసు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో తీవ్ర మనస్తాపానికి చెందిన రంజిత్‌కుమార్ ఈనెల 8న తన ఇంటిలో ఉరి వేసుకొని చనిపోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంలో రంజిత్‌కుమార్ మరణానికి భార్య స్వప్న, అత్త రాచ కొండ నాగమణి, బావమరిది రాచకొండ చంద్రశేఖర్, ప్రియుడు మిట్టకోలు దుర్గాప్రసాద్‌లు శారీరకంగా, మానసికంగా వేధించడమే కారణమని మృతుని తల్లి చిట్టి పోలు పద్మ ఫిర్యాదు మేరకు వారిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ జి.ముత్తయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# వైభవంగా గంగదేవవమ్మ జాతర

*పెన్‌పహాడ్,10జూన్,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మహిళ సముద్రం చెరువు వద్ద కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన గంగదేవవమ్మ జాతర గ్రామంలో యాదవులు సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో యాదవ సోదరులు గంగదేవవమ్మ తల్లి విగ్రహాన్ని భేరీలు, డిజె డ్యాన్స్‌ల మధ్య పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గంపల ఊరేగింపు చేపట్టి, మహిళలు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. జాతరను పురస్కరించుకుని గ్రామానికి విచ్చేసిన బంధుమిత్రుల రాకతో గ్రామంలో సందడి నెలకొంది. యాదవ సోదరులు గంగదేవవమ్మ తల్లి గ్రామాన్ని చల్లగా చూడాలని వేడుకున్నారు. తమ మొక్కలలో భాగంగా మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొర్ల అంజయ్య, ఉప్పునూతల సైదులు, రాయనిగూడెం వార్డు కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని, వీరమల్లు, గట్టిగొర్ల మల్సూర్, కట్ల నాగార్జున, గొర్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఉదారతను చాటిన స్నేహబృందం

## సహాయం చేసిన పూర్వ విద్యార్థులు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



వారంతా చిన్ననాటి స్నేహితులు.. కలిసిమెలిసి ఆటలాడుకుంటూ చదువుకున్నారు. పెరిగి పెద్దయి ఎవరికి వారు జీవితాలలో స్థిరపడ్డారు. ఇంతలో తమతో చదివిన చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో అకాల మృతి చెందాడన్న విషయం తెలిసి చలించిపోయారు. ఎలాగైనా స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించుకొని బృందంగా ఏర్పడి చేయి చేయి కలిపి చేతనైనంత సాయాన్ని చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు నగదును సేకరించిన మొత్తాన్ని మిత్రుడి వాళ్ల అమ్మకి అందజేశారు. వివరాల్లోకి వెళ్తే... యాదగిరిగుట్ట పట్టణంలోని గాంధీ బొమ్మ పరిధికి చెందిన మెరుగు బాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. 2001-2002 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన బాల్య మిత్రులంతా కలిసి మృతుని ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి సాయం చేయాలనే సంకల్పంతో రూ.35,800 సేకరించారు. ఆ సేకరించిన మొత్తాన్ని సోమవారం స్నేహితుని వాళ్ల అమ్మకు అందజేశారు. ఇందులో బాల్య మిత్రులు భోగ రమేష్, బూడిద బలరాం గౌడ్, ములుగు నరసింహ, గుండు నరసింహ, గుండ్ల నరేష్, బొడ్డు రాము, ఆకుల చంద్రమౌళి, బొజ్జ సాంబేషన, సుధగాని శేఖర్, గడ్డమీది నవీన్, మాటూరు శ్రీనివాస్ స్వామి, బోదాస్ నరసింహ, ఆకుల అనిల్, మానవతా దృక్పథంతో మిత్రునికి అండగా నిలిచి సాయాన్ని అందజేసిన స్నేహితులను గ్రామస్తులు అభినందించారు. ముందు తరం వారికి మీ స్నేహబంధం ఆర్థిక సహాయం స్ఫూర్తిగా నిలుస్తుందని గ్రామస్తులు అన్నారు. అదేవిధంగా బాలు కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సంకినేని జన్మదిన వేడుకలు

*పెన్‌పహాడ్,10జూన్,ప్రభాతవార్త:*



బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజీ శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వర్‌రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం బిజెపి జిల్లా నాయకులు తూముల సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకినేని పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటూ తమ ఔదార్యాన్ని చాటుకున్నారని అలాంటి మహనేత పుట్టినరోజు వేడుకలను నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను ఎన్నో ,ఆయన ఆయురారోగ్యాలతో కలకాలం జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సంకినేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీగా బాణా సంచాకాల్చి కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాపర్తి వెంకన్న, నెమ్మాది నగేష్, చినపంగి నాగరాజు, పిడమర్తి నాగయ్య, గూడెపూరి శ్రీనివాస్, చామకూరి వెంకటేష్, ఒగ్గు రాములు, ఎస్‌కె.లత్తు , దండం ప్రవీణ్, ఒగ్గు రాజు, మేడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# రజక సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా వీరమల్ల శీను

*నూతనకల్,10జూన్,ప్రభాతవార్త:*



నూతనకల్ గ్రామ రజక సంఘం గ్రామశాఖ అధ్యక్షుడిగా వీరమల్ల శీనును ఎన్నుకున్నట్లు ఆ సంఘం సభ్యులు సోమవారం తెలిపారు. వారితోపాటు ప్రధాన కార్యదర్శిగా నెల్లుట్లమహేష్, ఉపాధ్యక్షులుగా వీరమల్ల హుస్సేన్‌ను ఆ కమిటీ సభ్యులు ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహరించిన రజక సంఘం కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎల్లయ్య మృతి కుటుంబానికి తీరనిలోటు

*పెన్‌పహాడ్,10జూన్,ప్రభాతవార్త:*



ఎల్లయ్య లేని లోటు కుటుంబానికి తీరనిదని, టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు అన్నారు. మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిన్నని సందీప్ తండ్రి పిన్నని ఎల్లయ్య గత పది రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందగా, సోమవారం దశదిన కర్మ సందర్భంగా విచ్చేసి ఎల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఎల్లయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించినవారిలో మాజీ జెడ్పీటిసి పిన్నని కోటేశ్వర్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి ఆర్లి కేశవులు, గ్రామశాఖ అధ్యక్షులు దొంగరి సైదులు, మాజీ ఎంపిటిసి సునావత్ రమేష్ నాయక్, బిట్టు వీరయ్య, రణపంగ సాలయ్య మేకల మధుసూదన్, నిమ్మల కనకయ్య, తదితరులు ఉన్నారు.

# బావి పడి వ్యక్తి మృతి

*మోతె,10జూన్,ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు కాలుజారి వ్యవసాయ బావిలో పడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కట్టెబోయిన లింగయ్య యాదవ్(32) గొర్రెలు కాయడానికి వెళ్లాడు. కాగా వెళ్లిన వ్యక్తి కనబకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. వ్యవసాయ బావివద్ద చెప్పులు కనబడటంతో అనుమానంతో బావిలో వెతగా, అప్పటికే లింగయ్య మృతి చెంది ఉన్నాడు. బావి వద్దకు మంచినీరు తాగడానికి వెళ్లి కాలు జారి బావిలో పడి మృతి చెందినట్లుగా అనుమానిస్తున్నారు. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## టియుడబ్ల్యూజే అధ్యక్షులు యంబ నరసింహులు

భువనగిరి ప్రభాతవార్త:

దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు భువనగిరి మల్లేశం అన్నారు. సోమవారం భువనగిరిలో జరిగిన టీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల కోడ్ ముగిసినందున ఇచ్చిన మాటను నిలుపుకోవాలన్నారు. గతంలో పట్టాలు ఇచ్చిన జర్నలిస్టులందరికీ వెంటనే ఇండ్ల కేటాయించాలన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులలో రాయితీ ఇవ్వాలన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు అన్ని ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈనెల 19, 20వ తేదీలలో ఖమ్మంలో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే మూడవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్



సభ్యుడు వెలిమినేటి జహంగీర్, పాశం నవీన్, ఆరే కుమార్, బాలకృష్ణ, శశిధర్ రెడ్డి, సైమన్, బైరి విశ్వనాథం, ఎం.మల్లేశం, ఎండి.జమాలుద్దీన్, సతీష్, సురేష్, పి.నరసింహచారి, ఎండి.అప్జల్ తదితరులు పాల్గొన్నారు.




## ఢిల్లీలో కేంద్ర మంత్రులను సన్మానించిన ర్ట్రాష కిసాన్ మోర్చా

### -మోర్చా కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఢిల్లీలో కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసినటువంటి జి.కిషన్ రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌లను ఢిల్లీలో సోమవారం రాష్ట్ర కిసాన్ మోర్చా నుండి రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోలి మధుసూదన్ రెడ్డి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, పాపాయ్య గౌడ్ కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, నర్సింహారెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి; మైపాల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, పిట్లల శీను, రాములు, లింగస్వామి పాల్గొన్నారు.

## పెండింగ్ జీతాలు ఇప్పించాలని ఎంపీడీవోకు వినతిపత్రం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాల్లో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి గత పది నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, వెంటనే పెండింగ్ జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో దేవికకు గ్రామ పంచాయతీ సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఏ కార్యక్రమాలు చేపట్టిన ముందుండి నడిచేది గ్రామపంచాయతీ సిబ్బంది మీదనే భారం పడుతుందని, ప్రతిరోజు 24 గంటలు పని చేస్తేనే త్రాగు నీరు సరఫరా 5తో పాటు వీధి దీపాలు, గ్రామాల పరి శుభ్రంగా ఉంటాయని, వెట్టి చాకిరి చేస్తున్న జీతాలు ఇవ్వడంలో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందరో ఎవరికి అర్థం కావడం లేదని, ఎంపీడీవో వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న జీతాలు ఇప్పించాలని సిబ్బంది వేడుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నూటికి నూరు



శాతం దళితులే ఈ పనులు చేస్తున్నారని, ఎవరికి కూడా మా మీద కనికరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల ఉపాధ్యక్షుడు ఇటికాల పరశురాములు, అనపర్తి గిరిబాబు, అనంతుల ప్రభాకర్, గూడ రాజు, వంగాల యాదయ్య, చింతా వెంకటేష్, సిరిపురం యాదయ్య,, ఎలుకట్టి మల్లయ్య, వంగాల వెంకటమ్మ, కునగల స్వప్న, పందుల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలను వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ తరపున సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీల పథకాలకు సంబంధించి గతంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. కానీ గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాల నిమిత్తం దరఖాస్తుదారుల అప్లికేషన్లను ఆన్లైన్ చేయటకు మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆన్లైన్ కౌంటర్లను మున్సిపల్ కార్యాలయంలో పాత మున్సిపల్ కార్యాలయంలో కౌంటర్లు ఏర్పాటు చేసి ఆన్లైన్ ద్వారా లబ్ధిదారులకు న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణన కుమార్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాడూరు బిక్షపతి, గుండబోయిన సురేష్ యాదవ్, సిరిపంగా సుభాష్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## డీఈఓ నారాయణరెడ్డిపై చర్యలు తీసుకోవాలి: ఏబీవీపీ

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ ఉమ్మడి నల్లగొండ జిల్లా విభాగ కన్వీనర్ మణికంఠ గౌడ్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలతో కుమ్మక్కై పాఠశాలలను వ్యాపార కేంద్రాలుగా మారుస్తున్నారని, ప్రభుత్వ అనుమతి లేని విద్యాసంస్థల వ్యవహార శైలిపై పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు కల్పించాలి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



భువనగిరిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక సదుపాయాలగు మంచినీరు, ఎలక్ట్రీషియన్, డ్రైనేజీ మరమ్మతులు పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన ఇండ్లలో గృహప్రవేశాలు చేసుకొని నివాసం ఉండడానికి వీలు కల్పించాలని లబ్ధిదారులు సోమవారం భువనగిరి తహసిల్దార్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు చేగురి సుధాకర్, కొత్త సత్యం, ఒరిగే శంకర్, కాలేరు శివశంకర్, భామిని మంజుల, శ్రీదేవి, రేవతి, తాడియా బద్రి, రచ్చ సాయి భాస్కర, అజర్, రోహిణి, రవి, ఉప్పలంచి శశిరేఖ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జెడ్పి సర్వసభ్య సమావేశం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వపి ాస్తున్నట్లు జిల్లా పరిషత్ సీఈఓ ఎస్.శోభారాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మం గడళవారం ఉదయం 10:30 గం టలకు నిర్వహించే సమావేశానికి సభ్యులు, అన్ని శాఖల జిల ్లాస్థాయి అధికారులు శాఖపరమైన పరిధిలోని సమగ్ర నివేదికలతో హాజరు కావాలని సూచించారు.

## బీజేపీ ఆధ్వర్యంలో సంబురాలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో భారత ప్రధానిగా నరేంద్రమోడీ 3వ సారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మల్లాపురం గ్రామ బీజేపీ పార్టీ ఆధ్వరనంయలో సంబరాలు జరుపుకున్నారు. టపాకాయలు కాల్చి, గ్రామంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కర్రె బీరుమల్లయ్య,



వేముల మాధవరెడ్డి, అంకం ఉపేందర్, కంకల సిద్ధులు, పల్లెపాటి పెద్ద బాలయ్య, మంగ సోమరాజు, గోపగాని ప్రసాద్ గౌడ్, గుజ్జుల చంద్రశేఖర్ రెడ్డి, గుల్లేని సిద్ధు, కంకల మధు, కర్రె మహేందర్, మంగ మహేందర్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్లు నల్ల బ్యాడ్జీతో నిరసన

ఆలేరు ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం ఫోటోగ్రాఫర్ పులిమోని లింగస్వామి ఆదివారం జరిగిన దాడిని ఖండిస్తూ ఆలేరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాయపురం నరసింహులు ఆధ్వర్యంలో ఆలేరు మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు జిల్లా కార్యదిర్శ తునికి దశరధ, ఆకుపత్తి ప్రభాకర్, శనిగరం శ్రీనివాస్, గుండు మధుసూదన్, ఇప్పకాయల ప్రభాకర్, కోళ్ల నరేష్, రాయపురం శేఖర్, రాయపురం భాస్కర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్య తీసుకోవాలి

## ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ చైర్మన్ శీలం వెంకీ

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ 100 పడకల ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో వివిధ ఆరోగ్య సేవల కోసం వస్తున్న రోగులు, ప్రజల పట్ల దురుసుగా, అమర్యాదగా ప్రవర్తిస్తున్న సిబ్బందిపై చర్య తీసుకోవాలని ఆరోగ్యమే మహాభాగ్యం ట్రస్ట్ చైర్మన్ శీలం వెంకీ అన్నారు. ఆరోగ్య సిబ్బంది వ్యవహార శైలి పట్ల రోగుల ఇబ్బందులు తెలియజేస్తూ అ లాంటి సిబ్బందిపై చర్య తీసుకోవాలని సోమవారం ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ కరుణ్‌కుమార్‌కు ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వైద్య సేవల కోసం వస్తున్న రోగులు, బంధువుల పట్ల ఆస్పత్రికి చెందిన ఉద్యోగులు దురుసుగా మాట్లాడి అగౌరవపరుస్తున్నారని ఆరోపించారు. ఆస్పత్రిలో పని చేస్తున్న జీఎన్ఎం, ఏఎన్‌ంలు, వార్డ్‌బాయ్, స్వీపర్, వాచ్‌మెన్‌లు, ఉద్యోగులు సగం మందికిపైగా ఆస ్పత్రికి చుట్టపు చూపుగా వచ్చి బయట వ్యాపారాలు, సొంత పనులు చేసుకుంటున్నారని వారిపై పర్యవేక్షణ ఉండటం లేదని అన్నారు. ముఖ్యంగా కొంత మంది సిబ ్బంది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రైవేట్ ఆస్పత్రులలో పనిచేస్తూ ఉద్యోగానికి నా ్యయం చేయడం లేదని అన్నారు. ఆస్పత్రి సిబ్బంది వ్యవహార శైలి వల్ల రోగు లు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకొని రోగులకు నిబంధనలకు అనుగుణంగా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



# కంఠమహేశ్వరస్వామి పండుగకు మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో జూన్ 16న ఘనంగా నిర్వహించే గౌడ కులదైవం కంఠమహేశ్వరస్వామి పండుగకు రావాలని గౌడ సంఘం నాయకులు సోమవారం పౌసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హుజూర్‌నగర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ప్రతిసంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా కంఠమహేశ్వరస్వామి పండుగను ఘనంగా నిర్వహిస్తున్నామని మ ంత్రిగా, నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని తప్పకుండా హాజరు కావాలని నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆహ్వానం పలికారు. ఈ కార్య క్రమంలో గౌడ సంఘ పెద్దలు, పెద్ద గౌడ్ బెల్లం కొండ చినవెంకటేశ్వర్లుగౌడ్ (చిరంజీవి), తండు ఉపేందర్‌గౌడ్, సోమగాని రామ్మూర్తిగౌడ్, అయిల ప్రభాకర్‌గౌడ్, కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ యరగాని నాగన్నగౌడ్, మాజీ ఎంపిపి నర్సింగ్ వెంకటేశ్వర్లుగౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్‌గౌడ్, బెల్లంకొండ పెద వెంకటేశ్వర్లుగౌడ్., బాలెబోయిన సత్యనారాయణగౌడ్, ఎరగాని గురవయ్యగౌడ్, కారింగుల వెంకటేశ్వర్లుగౌడ్, ఎరగాని శ్రీనివాస్‌గౌడ్, అయిల వెంకన్నగౌడ్, పాండుగౌడ్, వల్లపుదాసు సాయన్నగౌడ్, చెనగాని సైదులుగౌడ్, రామకృష్ణగౌడ్, బతి ్తని వీరప్రసాద్‌గౌడ్‌తదితర నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థులపై దయ ఉంచి అన్ని హాస్టల్ భవనాల మరమ్మతులు చేపట్టాలి

*మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జరిగిన విద్యాభివృద్ధి సమావేశంలో బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధూళిపాల ధనుంజయనాయుడు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులపై దయ ఉంచి విద్యార్థులు ఉంటున్న హాస్టల్ భవనాలను వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల హాస్టళ్లలో కనీస మరమ్మతులు చేపట్టక సూమారు 10 సంవత్సరాలు దాటింది. ప్రభుత్వ హాస్టల్స్‌లో మల, మూత్రశాలలు, నీటి సౌకర్యం లేక విదా ్యర్థులు అనేక ఇబ ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో అనేక ప్రభుత్వ హాస్టల్ భవనాలు మరమ్మతులు లేక శిధిలావస్థలో ఉండటం వల్ల విదా ్యర్థులంతా తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక ్తం చేశారు. యుద్ధప్రాతిపదికన రాష్ట్రంలో గల అన్ని హాస్టళ్లకు కనీస సౌకర్యాలు కల్పించి మరమ ్మతులు చేపట్టాల ని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మేళ్లచెరువులో హాస్టల్ భవనం లేక పురాతన సౌకరా ్యలు లేని ఇంటిలో హాస ్టల్ ఇంటికి కిరాయి ఇస్తూ నడుపుతున్నారని, రా ష్ట్ర స్థాయిలో పారిశ్రామిక మండలమైన మేళ్లచెరువులో నిరుపేద విద్యార్థుల కోసం వెంటనే హాస్టల్ భవనం నిర్మించాలని కోరారు. జిల్లా అధికారులు వెంటనే మేళ్లచెరువులో ఉన్న హాస్టల్ దుస్థితిని పరిశీలించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్స్‌లో ఉండి చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు కనీసం సౌకర్యాలు కల్పిం చాలని కోరారు. ఈ సమావేశంలో విద్యార్థులు, సంఘాల నాయకులు అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు..



# రెండు దశాబ్దాల తరాత వారంతా కలిశారు

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు దశాబ్దాల క్రితం పాఠశాల విద్యాభా ్యసం పూర్తి చేసుకొని విడిపోయిన విద్యార్థులంతా ఒకచోట కలిశారు. 2004- 05లో ఇదే పాఠశాలలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం పేరుతో కుటుంబ సమేతంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా బాల్య స్నేహితులతో కలిసి ఆనందోత్సా హాలతో పాఠశాల ప్రాంగణంనందు సందడి చేశారు. నాటి మధుర జ్ఞా పకాలను గుర్తు చేసుకున్నారు. తమకు బోధించిన గురువులను ఆప్యాయపూర్వకంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. నాటి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్‌రెడ్డి,రంగారెడ్డి, ఉపాధ్యాయులు చం ద్రారెడ్డి, .సువర్ణ, చిన్నప్ప, పిఈటి వెంకటరెడ్డి, సుందర్‌రావు, పద్మావతి, కురివెళ్ల శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు తమ బ్యాచ్ తరపున పాఠశాల విద్యార్థుల సౌకరా ్యర్థం రూ.25 వేలతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసా ్తమన్నారు. పూర్వ విద్యార్థులు పి.శ్రవణ్‌కుమార్, బాలకృష్ణ, నరేష్, చిన్నమ్మాయి, నాగరాజు, సూర్యప్రకాశ్, చంటి, జానకి, నాగమ్మ, వెంకటరమణ, రాణి, శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.






# గోపాల మిత్రల పిఆర్‌సి బకాయిల విడుదలపై హర్షం

*నేరేడుచర్ల జూన్ 10 ప్రభాతవార్త*

పశు గణాభివృద్ధి శాఖలో గోపాల మిత్రలుగా పనిచేస్తున ్న రూ.1530 మందికి రూ.7,36,18,560 కోట్లను తెలంగాణ రాష్ట్ర ముఖ ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి విడుదల చేయడం పట్ల గోపాలమిత్రల సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు రామయ్య హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక విలేకరులసమావేశంలో మాట్లాడారు. ఎన్నికల సమయంలో గోపాలమిత్ర సంఘానికి కా ంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన విదంగా వంద రోజుల్లోనే పిఆర్‌సి బకాయిలు విడుదల చే సిందనా ్నరు. మిగిలిన సమస ్యలు సైతం త్వరలో పరిషా ్కరం అవుతాయని ఆశాభావ ం వ్యక్తం చేశారు. బకాయిలు విడుదల చేసిన ఆర్థిక శాఖ మం త్రి భట్టి విక్రమార్కతోపాటు సహకరించిన జిల్లా మంత్రులు కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర గోపాలమిత్ర సర్వీస్ అసోసియేషన్ గౌరవఅధ్యక్షులు, ఎమ్మెల్యే వేముల వీరేశం, రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా గోపాలమిత్రల సంఘం అద్యక్షులు అల్దాస్ లింగయ ్యగౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గోపాలమిత్రల సంఘం సభ ్యలు జొన్నలగడ్డ సైదులు, మోదాల బాలస్వామి, కుర్రా రాములు, బాలకృష్ణ, భుజంగరావు, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు విజ్ఞానానికి నిలయాలు

*మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త*

మండలంలోని వెల్లటూరు కాలనీలో సోమవారం బడిబాట కార్యక్రమాల్లో భాగంగా పుర వీధుల్లో ర్యాలీలు, ఇంటింటా ప్రచార కార ్యక్రమాలు విద్యార్థులందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రతి ఇంటి తల్లి దం డ్రులను కోరారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంఈవో సైదానాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నతమైన విద్యార్హత, అంకితభావం, అనుభవజ్ఞులైన ఉపాద్యాయులచే మెరుగైన విదా ్యబోధన ఉంటుందని, డిజటల్ టివిల ద్వారా విద్యా బోధన. అన్ని రకాల క్రీడల శిక్షణతో ప్రభుత్వ పాఠశాలలు విజ్ఞానానికి నిలయాలుగా ఉనా ్నయన్నారు. విద్యార్థులందరికీ ఉచిత విద్య. ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌పుస్తకాలు, స్కా లర్ షిప్‌లు, ఉచిత మధ్యాహ్న భోజనం, భోజనంలో గుడ్లు, రాగిజావ, బలవర్ధకమైన పోషకాహారములు, మినరల్ వాటర్, ఉచిత ఏకరూప స్కూల్ యూనిఫారమ్స్, ఇంకా అనేక సౌకర్యాలు విద్యార్థులకు కలి ్పసు ్తన్నామని వివరించారు. తలిదండ్రులపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా చక్కటి నాణ్యమైన విద్యా బోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో విదా ్యర్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయు లు, పాఠశాలల కమిటీల సభ్యులు, విద్యార్దులు, తల్లిదండ్రులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూన్ 10 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంబ ్సలింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వఅర్చనలు, సహస్రనామ అర ్చనలు, పారాయణములు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అ త్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధను ంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

### కొలిశెట్టి యాదగిరిరావు

తుంగతుర్తి, జూన్ 10 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులు పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా నిధులు వెంటనే అమలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు కోరారు. సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని ఉద్యోగస్తుల భవనంలో పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల సన్నాహాక సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్షకాలం ప్రారంభమైంది. రైతులకు, ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసుకొనుటకు ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా సంక్షేమ పథకాన్ని వెంటనే అమలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, మండల కార్యదర్శిలు కడియం కుమార్, కల్లెపల్లి భాస్కర్, నాయకులు దేవరాజు, ముత్తయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, వెంకయ్య, సావిత్రి, శైలజ, పులయ్య తదితరులు పాల్గొన్నారు.



# చెరువుమట్టి సాకుతో స్మశాన వాటికధ్వంసం

### -నిద్రమత్తులో అధికారులు

### -చర్యలు తీసుకోవాలని అఖిల పక్షం డిమాండ్

వేములపల్లి ప్రభాతవార్త:

చెరువు మట్టి సాకుతో స్మశాన వాటికలను ధ్వంసం చేస్తున్న పట్టిం చుకోని నాధుడే కరువ య్యారని, అరికట్టాల్సిన ప్రభుత్వాధికారులు నిద్రమత్తులో ఉన్నారని వేములపల్లి మండల సీపీఐ ఎం కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, మొల్కపట్నం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాదూరి కిరణ్ రెడ్డిలు ఆరోపించారు. మండలంలోని మండలంలోని అనా ్యక్రాంతానికి గురైన చెరువు, స్మశాన వాటికను సోమవారం సీపీఎం పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాదూరు కిరణ్ రెడ్డి, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బొమ్మగాని ఎల్లయ్య, అఖిలపక్ష నాయకులతో కలిసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొల్కపట్నం గ్రామంలోని ఊర చెరువులో మట్టిని గ్రామానికి చెందిన నలుగురు, ఐదుగురు రైతులు పొలాలో పోసుకుంటామనే సాకుతో చెరువు మట్టిని వేలాది ట్రాక్టర్లతో తవ్వి ప్రైవేటు కట్టడాలకు అక్రమంగా తరలించుకుపోతున్నారన్నారు. ఈ క్రమంలో మట్టి మాఫియా చెరవను సైతం ధ్వంసం చేస్తున్నారని, గతంలో ప్రభుత్వ అధికారులకు తెలియజేయగా నామమాత్రంగా తనిఖీలు చేసిన అధికారులు నిమ్మకు నీరుఎత్తనట్టు వ్యవహరిస్తున్నారన్నా పరిస్థితి దాపురించిందన్నారు. ఇదే అదునుగా భావించిన మట్టి మా ఫియా అధికారుల ప్రోత్భలంతో గ్రావ ానికి సంబంధించిన స్మశాన వాటికను సైతం అన్యక్రాంతం చేస్తు న్నాం ్నారని ఇప్పటికైనా సం బంధిత అధికారులు క్షేత్ర ్స్థాం ులో పర్యటించి సంఘటన స్థల ాన్ని పరిశీలించి ఊరికి సం బంధించిన స్మశాన వాటికను, చెరువును సంరక్షించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రెమడాల కరుణాకర్, కొలిపాక సోమయ్య, కందిమల్ల పాపిరెడ్డి, భారీ సైదులు, మేరెడ్డి పృధ్వి రెడ్డి, కప్పి అంజయ్య, బొమ్మగాని సోమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

అడ్డగూడూరు ప్రభాతవార్త:



ఎరువులు, విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆలేరు ఏడిఏ వెంకటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం అడ్డగూడూరు పట్టణ కేంద్రంలోని ఎరువుల దుకాణంలో ఆయన తనిఖీ చచేశారు. తయారీ తేదీన ముద్రించని రూ.419000 విలువ గల వరి విత్తనాలను గుర్తించి స్టాప్ సేల్ వేసినట్లు తెలిపారు. స్టాక్ బోర్డు ప్రతిరోజు అప్డేట్ చేయాలని అన్నారు. బోర్డుపైన తెలిపిన విత్తనాలు లేవు అని రైతులకు తెలిపినట్లైతే వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి తీసుకురవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏవో బి.అరుణ కుమారి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రామీణ వైద్యులకు చట్ట భద్రత కలిపించాలని ధర్నా, ర్యాలీ

శాలిగౌరారం ప్రభాతవార్త:





రాత్రినక, పగలనక గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న గ్రామాలలో పనిచేసే ఆర్ఎంపీ డాక్టర్లకు చట్టభద్ధత కలిపించాలని కోరుతూ శాలిగౌరారం మండల ఆర్ఎంపీ వైద్యులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. వైస్సార్ ప్రభుత్వంలో ఆర్ఎంపీలకు ప్యారామెడికల్ శిక్షణ ఇప్పించారని, తమకు చట్ట బద్ధత కలిపించచే సమయంలో సీఎం రాజశేకర్ రెడ్డి మరణించడం దురదుష్టకరమని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులకు ఎటుంటి సహాయ సహకారాలు అందించలేదని వృత్తిరీత్యా మాకు సహకారం ఉన్నప్పుడే గ్రామాల్లో ప్రజలకు మేము వైద్యం అందించగలమని తెలిపారు. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడికీ బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సీనియర్ ఆర్ఎంపీ వీపూరి పరాంకుశం, గౌరవ అధ్యక్షులు దునక వెంకన్న, బండారు ధనుంజయ, మాదు వెంకన్న, అశోకా చారి, దామెర్ల శ్రీనివాస్, జెబ్బార్, దొనకొండ అంజయ్య, స్వామి, వీరాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

# మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం మోత్కూర్ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన యాదాద్రి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి బీసీ రిజర్వేన్ సాధన సమితి ఆధ్వర్యంలో మోత్కూరులో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఎంపీ సానుకూలంగా స్పందింఇ రెవెన్యూ డివిజన్కై నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు సూధగాని పాండు, పల్లెపంగ నర్సింహ్మా, రమేష్, రామనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేల్‌పై అసత్య ఆరోపణలు మానుకోవాలి

### -మాజీ వార్డు మెంబర్ కూరెళ్ల ఉప్పలయ్య

మోత్కూర్ ప్రభాతవార్త:



తుంగతుర్తి నియోజకవర్గంలో శాసనసభ్యులు మందుల సామేల్‌పై సోషల్ మీడియాలో ప్రతిపక్ష నాయ ుకులు చేస్తున్న అసత్య ఆరోప ణలు మానుకోవాలని మోత్కూర్ మాజీ వార్డు మెంబర్, కాంగ్రెసన నాయ కులు కూరెళ్ల ఉప్పలయ్య సోవ ువారం ఒక ప్రకటనలో కోరారు. జా జిరెడ్డిగూడెం, వంగమర్తి నుండి ఇసుక రవాణా చేస్తున్నారనేది అవాస్తవమని, అక్కడనుండి ఇసుకను ప్రభుత్వ అనుమతితోనే యాదాద్రి థర్మల్ ప్లాంట్లు, ఖమ్మం మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను ఇక్కడి నుండి తీసుకు వెళుతుండడం వాస్తవవమని, అది తెలియని కొందరు వ్యక్తులు ఎమ్మెల్యేపై వారి ఇష్టం వచ్చిన రీతిలో అస్యత ప్రచారాలు మనకుంటే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

## వృద్ధాశ్రమంలో చీరాల పంపిణీ

మునగాల, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఇందిరా వృద్ధాశ్రమంలో సోమవారం మునగాల మండల కేంద్రానికి చెందిన సుంకరి నాగయ్య వృద్ధులకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పధంతో పేద ప్రజలకు సేవా చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం వృద్ధాశ్రమంలో వృద్ధులకు చీరలు పంపిణీ చేస్తున్నటునఉల తెలిపారు. కార్యక్రమంలో ఎల్.ఈదయ్య, వృదాశ్రమం నిర్వహకులు విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బడిబాటను ప్రారంభించిన ఎంపీపీ

మునగాల, ప్రభాతవార్త :



మండల పరిధిలోని మాధవరం ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాటను ఎంపిపి ఎలకబిందు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామంలోని బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసు కోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పుస్తకాల పంపిణీ, యూనిఫాం అందిస్తారన్నారు. దీంతోపాటు పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని విద్యార్ధులకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క విద్యార్ధిని విద్యార్ధుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నవీన్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

కోదాడ ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆధ్వరనంయలో భారీ నీటిపారుదల, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోదాడకు వ్చన సందర్భంగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందింన మంత్రి ఉత్తమ్ వీలైనంత తొందరలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, ప్రధాన ఆకర్యదర్శి బొల్లు రాంబాబు, కోదాడ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాస రావు, వై.నరసయ్య, ఖలీల్, అహ్మద్, అప్పారావు, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 23వ వర్ధంతి

**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని భారఖత్ గూడెంలో టీడీపీ సీనియర్ నాయకులు కోదాడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జెట్టి వెంకట్ రెడ్డి 23వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మండలంలో జెట్టి వెంకట్ రెడ్డి సేవలు మరువలేనివి అన్నారు. టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేశారన్నారు. పేద ప్రజలకు సేవలందించడంలో ముందుండే వారన్నారు. తొలుత పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అన్నదన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జెట్టి నర్సిరెడ్డి, జెట్టి రామిరెడ్డి, జెట్టి వీరారెడ్డి, సల్ల గురవయ్య, గోలి పూర్ణశంకర్ రావు, జానీ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు సంక్షేమ పథకాలు అందించాలి

కోదాడ ప్రభాతవార్త:

రాష్ట్రంలో వ్యవసాయ సీజన్ ప్రారంభమవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు రైతు భరోసా, పండించిన పంటలకు బోనస్, పంట బీమా వంటి పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే విధి విధానాలు రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పాశ్య పద్మ అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తమ్మరలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాద్ అధ్యక్షతన జరిగిన రైతులు, కౌలు రైతుల అవగాహన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌలు రైతుల సంఘం ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, కౌన్సిలర్లు సామినేని నరేష్, బత్తినేని హనుమంతరావు, కనగల రాధాకృష్ణ, రైతు సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లు ప్రసాద్, తుమాటి



రామయ్య, మాతంగి ప్రసాద్, కనగల శేషగిరి, పూర్ణ, హరికృష్ణ, ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ

కోదాడ ప్రభాతవార్త:



సోమవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హాస్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దడాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ.. 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణ ప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానిసక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు. ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర, గడ్డం లక్ష్మీ ప్రసన్న, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అంనత చక్రవర్తి, ఓరుగంటి నిఖిల్, రాయిపు వెంకటనారాయణ, జిల్లా లక్ష్మీ నరసయ్య, జగిని ప్రసాద్, వంగవీటి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

కోదాడ ప్రభాతవార్త:

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలంగాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కెపి మంగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యా వైద్యం ప్రభుత్వ బాధ్యత అని ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ



కార్యక్రమంలో ప్రాంతీయ అధ్యక్షులు వి.వెంకటరమణ, కాప్రా ఉపాధ్యక్షులు జి.వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రంగారెడ్డి, జి.వెంకటరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.రంగారెడ్డి, జి.వెంకటేశ్వర్ రెడ్డి, షేక్ ఖాజామీయా, డిఎన్.స్వామి, శేఖర్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై దృష్టి సారించాలి


మునగాల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై దృష్టి పెట్టాని సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ ఆకర్మిక సంఘం జిల్లా ప్రధాన కార్దయిర్శ సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ ఆకర్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిధిగా ఆయన హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉ్న క్లైయిములను తక్షణమే పరిష్కారం అయ్యేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు, మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం, మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి, ప్రధాన కార్దయర్శ మామిడి నాగేంద్రబాబు, పట్టణ అధ్యక్షుడు అల్లి నాగరాజు, ఉపాధ్యక్షుడు కోల ఆంజనేయులు ఎస్కె సైదా, ఎం.జాన్‌పాషా, కనకయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామంలో ఘనంగా సంకినేని పుట్టినరోజు వేడుకలు

పెన్‌పహాడ్,10జూన్,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల,పొట్లపహాడ్ గ్రామాలలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ,మాజి శాసన సభ్యులు సంకినేని వెంకటేశ్వర్‌రావు పుట్టినరోజు వేడుకలను సోమవారం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకినేని ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ,ఆయురా రోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పొట్లపాడు గ్రామంలో డిజె చప్పుళ్లతో భారీగా బాణాసంచా కాల్చారు.అనంతరం కేక్ కట్‌చేసి కార్యకర్తలకు ,అభిమానులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు బొల్లం అరవిందు,మండల ఉపాధ్యక్షులు మామిడి శ్రీనివాస్, మండల యూత్ ప్రెసిడెంట్ మామిడి దినేష్,మామిడి వెంకన్న,గోపగాని కృష్ణ,శ్రీనివాస్, శేఖర్,మామిడి నితిన్,సాయి,నిమ్మల సైదులు,తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:**
సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి 40 ఫిర్యాదులను స్వీకరించారు. ఇందులో రెవెన్యూ శాఖ 30, మున్సిపాల్ శాఖ 5, విద్యాశాఖ 3, పోలీసు, కార్మిక శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, అమ్మ ఆదర్శ పాఠశాలలకు చెందిన మిగిలి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని ఆయన ఆదేశించారు.

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ.కృష్ణన్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేట్ పరిపాలనాధికారి జగన్మోహన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో 12 ఫిర్యాదులు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 12 ఫిర్యాదులు వచ్చాయి, వివిధ సమస్యలపై బాధితుల నుండి వచ్చిన అర్జీలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజావాణిలో బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీసు స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ.. పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చచేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.



# ప్రారంభమైన టీచర్ల పదోన్నతులు,బదిలీలు

**నల్గొండ అర్బన్ ప్రభాతవార్త:**
ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. సెప్టెంబరులో గత బిఆర్ఎస్ ప్రభుత్వం టీచర్ల, ప్రమోషన్లు, బదిలీల కార్యచరణ చేపట్టగా స్కూల్ అసిస్టెంట్ కేడర్ నుంచి పిజిహెచ్ఎం ప్రమోషన్‌లు,పిజి హెచ్ఎం కేడర్ నుంచి పిజిహెచ్ఎం ట్రాన్స్ ఫర్‌లు, స్కూల్ అసిస్టెంట్ నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు ట్రాన్స ఫర్‌ల ప్రక్రియ పూర్తయింది. తర్వాత దశలో చేపట్టాల్సిన సెకండరీ గ్రేడ్ టీచర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లు, సెకండరీ గ్రేడ్ టీచర్ స్థాయి నుంచి సెకండరీ గ్రేడ్ టీచర్ బదిలీలు హైకోర్టు ఆదేశాలతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొందరు ఎస్టీటీలు టీచర్ ఎలిజిబులిటి టెస్టు ఉత్తీర్ణులైన వారికి స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించాలని హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసుకు సంబంధించి ఇటీవల హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు 2010 కంటే ముందు నియామకమైన ఎస్జీటీలకు టెట్ అర్హతతో సంబంధం లేకుండానే ప్రమోషన్ కల్పించానున్నారు. వారితో పాటు గ్రేడ్ 2 లాంగ్వేజ్ పండిత్‌లకు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లకు స్కూల్ అసిస్టెంట్ హోదా కల్పించనున్నారు. గ్రేడ్-1 లాంగ్వేజ్ పండిత్, తెలుగు,హింది పోస్టులను గతంలోనే స్కూల్ అసిస్టెంట్ స్థాయి పోస్టులుగా మార్చారు. ప్రస్తుతం చేపడుతున్న బదిలీలు,ప్రమోషన్‌లలో మూడు సంవత్సరాల కంటే తక్కువ పదవీ విరమణ వయస్సున్న టీచర్లు ప్రమోషన్ పొందినప్పటికి ట్రాన్స ఫర్‌ల నుంచి మినహాయింపు కల్పిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్‌గా ప్రమోషన్ పొందే వారికి ఇంటర్మీడియట్‌తో పాటు డిప్లొమో ఇన్ ఎడ్యుకేషన్ లేదా తత్సమాన విద్యార్హత ఉండాలని నిర్ణయించారు.

**– స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌కు అర్హుల జాబితా ప్రకటించనున్న డిఈవో –**

స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్‌లకు అర్హులైన సెకండరీ గ్రేడ్ టీచర్, గ్రేడ్-2 లాంగ్వేజ్ పండిత్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల జాబితాను డిఈవో ప్రకటించనున్నారు. ఈ జాబితాలో ఎవరైనా అర్హులకు స్థానం దక్కకపోయినా, అనర్హులకు చోటు దక్కినా ఏమైన అభ్యంతరాలుంటే ఈనెల 10, 11 తేదిల్లోగా సరైన ఆధారాలతో డిఈవోకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదులను పరిశీలించి అవసరం అయితే సీనియార్టి జాబితాలో ఈనెల 12న మార్పులు చేసి అర్హులైన జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 13 నుంచి 16 వరకు ప్రమోషన్‌లు పొందే ఉపాధ్యాయులు వెబ్ ఆప్షన్‌ల ద్వారా ప్రాధాన్యతలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు ఇచ్చిన ప్రాధాన్యతను అనుసరించి వారు కోరుకునే వాటిలో ఏదో ఒకచోట పోస్టింగ్ వస్తుంది. ప్రస్తుతం చేపడుతున్న ప్రమోషన్‌లు, ట్రాన్స ఫర్‌లు జిల్లా యూనిట్‌గా పరిగణలోకి తీసుకుని చేపడుతున్నావే అయినందున బదిలీలు జిల్లా పరిధిలో మాత్రమే జరుగుతాయి.

**సెకండరీ గ్రేడ్ టీచర్ల ట్రాన్స ఫర్‌లు –**

సెకండరీ గ్రేడ్ టీచర్ హోదాలో ఉన్న గ్రేడ్-2 లాంగ్వేజ్ పండిత్‌లు, పిఈటీలు అందరూ స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొందనున్నారు. వారితో పాటు ఎస్టీటీలతో అర్హులైన సీనియర్లు కూడా స్కూల్ అసిస్టెంట్‌లుగా ప్రమోషన్ పొందుతారు. అప్పుడు ఎస్జీటీలలో ఏర్పడిన ఖాళీల వివరాలను ఈనెల 17న ప్రకటించనున్నారు. ఖాళీలలో ట్రాన్స ఫర్‌ల కోసం ఎస్టీటీలకు ఈనెల 18 నుంచి 20వరకు వెబ్ ఆప్షన్‌ల నమోదుకు అవకాశం కల్పిస్తారు. ఈ నెల 22లోగా ప్రమోషన్‌లు, ట్రాన్స ఫర్‌ల కార్యచరణ పూర్తి చేయనున్నారు.

**పారదర్శకంగా చేపడుతున్నాం**

**– డీఈవో బొల్లారం బిక్షపతి**



జిల్లాలో ప్రమోషన్‌లు, ట్రాన్స ఫర్‌ల ప్రక్రియను పారదర్శకంగా చేపడుతున్నాం ఎలాంటి ఆపోహలకు తావు లేకుండా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రక్రియను పూర్తి చేస్తాం. ప్రమోషన్‌లకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలుంటే గడువులోగా ఆధారాలతో ఫిర్యాదు చేస్తే పరిశీలించి పరిష్కరిస్తాం.

# కేంద్ర మంత్రులకు అభినందనలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 10 ప్రభాతవార్త**



కే ంద్రంలో మూడవసారి కొలువు తీరిన బిజెపిపార్టీ నేతృత్వంలోని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో కొలువు తీరిన కేంద్ర ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం నుంచి మంత్రి పదవులు పొంది బొగ్గు గనుల శాఖ మంత్రిగా నియమించబడిన కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్‌లను హుజూర్‌నగర్ మాజీ ఎమ్మె ల్యే శానంపూడి సైదిరెడ్డి సోమవారం హై ద్రాబాద్‌లో వారిని కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి దీటుగా బిజెపి బలపడుతుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపి అన్నారు. కేంద్రంలో నరే ద్ర మోడీ ప్రభుత్వం దేశాభివృద్ధికి చేస్తున్న కృషిలో భాగంగా తెలంగాణకు మంత్రి పదవులుఇచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడంపట్ల ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజావాణిలో 68 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
గ్రీవెన్స్‌లో వచ్యే ప్రతి దరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డిఎఫ్ఓ సతీష్ కుమార్, జెడ్‌పిసిఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజుతో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో అధికారులు తప్పకుండా హాజరు కావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో ఎక్కువగా భూసమస్యలకు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 32 మొత్తం 68 దరఖాస్తులు అందాయని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, డీఈఓ అశోక్, డీపీఓ సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డీఎంహెచ్ఓ కోటాచలం, డీటీడీఓ శంకర్, డీడబ్ల్యూఓ వెంకట రమణ, ఏఓ సుదర్శన్ రెడ్డి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

**మఠంపల్లి జూన్ 10 ప్రభాతవార్త**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకలు శా స్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామివారి గరుడ వాహనసేవలో భక్తులు పాల్గొని, కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వా మి వారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొం డ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

